ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
మంగళవారం, అక్టోబర్ 29, 2024 | సంపుటి - 20 | సంచిక 33 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం

### దీపావళికి ముందే దిగజారుతున్న పరిస్థితి

న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారు ణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగుల బెడుతుండ డంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య యంత్రణ మండలి పేర్కొంది. 2లో

# టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

### స్పెయిన్ ప్రధానితో రోడ్ షో

### లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ




గాంధీనగర్ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు (సోమవారం) ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయో గిస్తారు. మన దేశంలో మొట్టమొదటి ప్రైవేటురంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఇదే కావడం గమనార్హం. మిగతా 2లో

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

### జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ

### విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి

### తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్

### కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు



**జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరపున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది. కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.**

హైదరాబాద్ : కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. మిగతా 2లో



## మంత్రి పొంగులేటికి సిఎం రేవంత్ శుభాకాంక్షలు

హైదరాబాద్ : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు సీఎం తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, తోటి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు శభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టారు.

## వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ

### 2026 కొనసాగనున్న ప్రక్రియ

### చివరిసారిగా 2011లో లెక్కలు



న్యూఢిల్లీ : దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుం దని వెల్లడించాయి. జనగణన పూర్తి కావడానికి దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2లో

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన

### డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో మొత్తం 70 మంది డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. 2లో



## ఆగని బెటాలయిన్ పోలీసుల నిరసన

### సచివాలయముట్టడికి యత్నం

### పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**రాష్ట్రమంతటా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ నిరసన తెలుపుతున్న టీజీఎస్పీ కానిస్టేబుళ్లను సచివాలయ ముట్టడికి యత్నించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నగరానికి వచ్చిన బెటాలియన్ కానిస్టేబుళ్లు సోమవారం ఉదయం సచివాలయం వద్దకు బయలుదేరారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ వస్తున్న వారిని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు తమ ఆవేదనను వెళ్లగక్కారు.**

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ జితేందర్ తమను పిలిచి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డే ఏక్ పోలీస్ చేస్తానని వందసార్లు చెప్పాడని ఓ బెటాలియన్ కానిస్టేబుల్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తమను కనీసం కలవడం లేదని అన్నారు. ఒక రివ్యూ మీటింగ్ పెట్టి మా సమస్యను తీర్చే సమయం కూడా లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేతగాక అన్ని వ్యవస్థలను నాశ నం చేస్తూ.. న్యాయం చేయాలని అడిగిన వారిని అరెస్టులు



## 400కు పైగా విమానాలకు బాంబు బెదిరింపులు

### అప్రమత్తమైన జాతీయ దర్యాప్తు సంస్థ

న్యూఢిల్లీ : దేశంలో ఇటీవలే వరుస బాంబు బెదిరింపు ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. రెండు వారాల వ్యవధిలోనే ఏకంగా 400కుపైగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ అప్రమత్తమైంది.

## పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్



హైదరాబాద్ : రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాకే కాదు.. దీపా వళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా అని ప్రశ్నిం చారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. వాటిని కొనాలని అధికారులకు ఆదేశాలు అందలేదని విమర్శిం చారు. ప్రభుత్వా నికి రైతుల గోస పట్టడం లేదని మండిపడ్డారు. రాజకీయాలపై పెట్టిన దృష్టి ధాన్యం కొనుగోళ్లపై ఎందుకు పెట్టరని, రైతులంటే ఎందుకంత అలుసని నిలదీశారు. మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతు న్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? అని ప్రశ్నించారు. రాజకీయాల్లో రాక్షస క్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలని హితవుపలికారు. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు 2లో

## రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

### 11 నెలల పాలనలో అన్నీ మోసాలే

### నిరుద్యోగులకు భృతి లేదు.. నియామకాలు లేవు

### ఫీజు రియంబర్స్‌మెంట్.. రైతు భరోసా ఏమైంది

### ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది

### రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు



హైదరాబాద్ : రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండి పడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్య గులు, ఉద్యోగు లను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది 2లో

# రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం

సోమవారం ఉదయం ఢిల్లీలో ఏక్యూఐ 328 వద్ద నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ముఖ్యంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఏక్యూఐ 357 గా నమోదైనట్లు పేర్కొంది. ఇక అక్షర్‌ధామ ఆలయం వద్ద 357గా గాలి నాణ్యత నమోదైనట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నట్లు వెల్లడించింది. గాలి నాణ్యత క్షీణించడంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే.

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

చేయవద్దని ఎక్స్ వేదికగా కోరారు. 'దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా?కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. ధాన్యం కొనాలని అధికారులకు ఆదేశాలు అందవాయే.. ప్రభుత్వానికి రైతుల గోస పట్టదాయే!! ÷ూజకీయాలపై పెట్టిన దృష్టి? ధాన్యం కొనుగోలుపై ఎందుకు పెట్టరు? రైతులంటే ఎందుకంత అలుసు? మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? ÷ూజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించండి.. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయకండి..' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన

ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్?వర్లు జరిగాయి. ఈ మేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, ధరణి స్థానంలో భూమాత, పెండింగ్ భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేకాంశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు తెలిస్తోంది.

# ప్రజాపాలన అంటే ఇదేనా

### రేవంత్ సర్కార్‌పై రేగా మండిపాటు

భద్రాచలం : మాది ప్రజా పాలన అంటూ పదే పదే వల్లె వేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్రంలో కక్షపూరిత పాలన సాగిస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. పదకొండు నెలల పాలనలో సాధించేదేమీ లేదన్నారు. కక్షసాధింపు ధోరణితో కూడుకున్న పాలన సరికాదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలనను గాలికొదిలేసిన మంత్రులు విదేశీ యాత్రల్లో విహరిస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు.అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందన్నారు. కేటీఆర్ కుటుంబ సభ్యులు తెలంగాణ సంప్రదాయం ప్రకారం దావత్ చేసుకుంటే దానిని రేవ్ పార్టీగా చిత్రీకరించి రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. భవిష్యత్ అంతా బీఆర్ఎస్‌దేనని, కార్యకర్తలు అధైర్యపడకుండా ముందుకు సాగాలన్నారు. పాలక ప్రభుత్వాలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల గొంతునొక్కే ప్రయత్నం చేస్తే అంతకంతకూ ముందుకు పోతామని రేగా స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానే రామకృష్ణ, చర్ల మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, ఆకోజు సునీల్‌కుమార్, కణితి రాముడు, కోల రాజు, రేసు లక్ష్మి, రామిరెడ్డి, ప్రకాశ్, గుంజా ఏడుకొండలు, సీతామహాలక్ష్మి, కీసర యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ యాప్‌తో రహస్య కెమెరాలకు చెక్

న్యూఢిల్లీ : బెడ్రూం కార్యకలాపాలు ఇటీవల సోషల్ మీడియాకెక్కి పరువును గంగపాలు చేస్తున్నాయి. ఈ ప్రైవేటు కార్యం రహస్య కెమెరాలకు చిక్కడంతో బోల్డన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. దీంతో మధురంగా ఉండాల్సిన ఏకాంత క్షణాలు చేదు గుళికలుగా మారిపోతున్నాయి. అయితే, ఇకపై ఎలాంటి బెరుకు లేకుండా, తమను ఫొటోలు, వీడియోలు తీస్తారన్న భయం లేకుండా నిశ్చింతగా ఆ మధుర క్షణాలను ఆస్వాదించవచ్చు. ఇందుకోసం జర్మన్ సెక్సువల్ హెల్త్ బ్రాండ్ 'బిల్లీ బాయ్' సరికొత్త యాప్‌ను ఆవిష్కరించింది. కమ్‌డోమ్”గా పిలిచే ఈ యాప్ 'డిజిటల్ కండోమ్”గా వ్యవహరిస్తుంది. ఏకాంతంలో ఉన్నప్పుడు స్మార్ట్‌ఫోన్లలోని కెమెరాలు, మైక్రోఫోన్లు పనిచేయకుండా ఈ యాప్ అడ్డుకుంటుంది. ఇకపై ఏకాంతంలో మనకు తెలియకుండా ఆ సీన్లను వీడియోలు, ఫొటోలు తీయడం, ఆడియోను రికార్డు చేయడం జరగదని బిల్లీబాయ్ పేర్కొంది. ఈ యాప్‌ను 30 దేశాల్లో విడుదల చేశారు. ఇది బ్లూటూత్ సాంకేతికతతో సమీపంలోని స్మార్ట్‌ఫోన్లను నిర్వీర్యం చేసి ఏకాంతాన్ని ఆహ్లాదంగా మారుస్తుంది. ఎవరైనా వీడియోలు, ఫొటోలు తీయాలనుకున్నా కమ్‌డోమ్ యాప్ వెంటనే రియాక్ట్ అవుతుంది. అలారం మోగి యూజర్లను అప్రమత్తం చేస్తుంది.

# టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

ఒప్పందంలో భాగంగా ఈ ఫెసిలిటీలో మొత్తం 40 విమానాలను తయారు చేస్తారు. ఏవియేషన్ దిగ్గజ కంపెనీ 'ఎయిర్‌బస్' నేరుగా 16 విమానాలను భారత్‌కు అందించనుంది. టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీ ప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. సైనిక విమానాల తయారీ కోసం భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రైవేట్ రంగ ప్లాంట్ ఇదేనని తెలిపింది. “టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ భారత్‌లో 40 విమానాలను తయారు చేసే బాధ్యతలు తీసుకుంటుంది. ఈ ఫెసిలిటీ దేశంలోనే తొలి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌గా నిలిచింది. తయారీ నుంచి అమరిక వరకు సమస్త వ్యవస్థ ఇక్కడే ఉంటుంది. విమానాలను టెస్టింగ్ చేయడం నుంచి డెలివరీకి అవసరమైన అర్హత ప్రమాణాలను కూడా ఇక్కడే నిర్వహిస్తారు” అని పేర్కొంది. కాగా టాటా కంపెనీలతోపాటు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ ప్రభుత్వ కంపెనీలతో పాటు ప్రైవేట్ రంగానికి చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా కంపెనీలు కూడా తమ సహకారాన్ని అందించనున్నాయి. కాగా వడోదరలో ఏర్పాటు చేసిన ఫైనల్ అసెంబ్లీ లైన్‌కు అక్టోబర్ 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తయ్యి అందుబాటులోకి రావడంతో ఇవాళ ప్రారంభించారు.

# వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ

హెూంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-82, ఆర్టికల్-170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలో అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ఇక చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం కులగణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది. దేశంలో ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002లలో నాలుగుసార్లు నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973 లో నిర్ణయించడం జరిగింది. దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారిందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసి ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు.

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷-డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

# తెలంగాణలో రాజకీయ కలకలం

### ప్రధాన పార్టీల మధ్య మాటల తూటాలు

### జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందనే ఉత్కంఠ

హైదరాబాద్ : జన్వాడ ఫామ్ హౌస్ పార్టీపై రాజకీయ పోరాటం లేదా గందరగోళం తారాస్తాయికి చేరింది. ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అటు.. ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీగా ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ భగ్గుమంది. ఇంతకీ.. జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది ఫ్యామిలీ పార్టీనా?.. రేవ్ పార్టీనా?.. అసలు.. మొత్తం ఎపిసోడ్‌పై పోలీసు ఎంక్వైరీలో ఏం తేలబోతోందన్న చర్చ సాగుతోంది. గతకొంతకాలంగా సైలెంట్‌గగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే.. గత రెండు, మూడు రోజులుగా దీపావళి పండుగ వేళ పొలిటికల్ బాంబులు పేలతాయన్న మంత్రి పొంగులేటి కామెంట్స్ కాక రేపుతున్నాయి. అధికార, విపక్షాల మధ్య పొలిటికల్ బాంబులు టార్గెట్‌గా మాటలయుద్ధాలు నడుస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి సమయంలోనే సడెన్‌గా జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెరపైకి రావడం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేగింది. దాంతో.. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు విరుచుకుపడ్డారు. డ్రగ్స్ కల్చర్‌కు వ్యతిరేకమని చెప్పిన బీఆర్ఎస్ నేతలు.. ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారంపై సమాధానం చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్లాన్ ప్రకారం ఫామ్ హౌస్ పార్టీని కాంగ్రెస్ నేతలు వివాదాస్పదంగా మార్చారని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఎపిసోడ్ మొత్తంలో పోలీసుల తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇక.. ఫామ్ హౌస్ పార్టీ అంశంలో రాజకీయాలకు అతీతంగా చట్టప్రకారం వ్యవహరించాలని కేంద్రమంత్రి, బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాలనతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు కక్ష సాధింపు చర్యలు దిగడం కాదని నిజాన్ని నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు.జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంలో సీరియస్‌గా ఎంక్వైరీ జరగాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫామ్ హౌస్‌లో ఏం జరిగిందో తేలాలంటే ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే.. ఫామ్ హౌస్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతల తీరును బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. కొత్తగా ఇళ్లు కట్టుకుని ఫ్యామిలీ పార్టీ చేసుకుంటే.. రేవ్ పార్టీ అని ప్రచారం చేస్తారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్తోన్న పొలిటికల్ బాంబులు ఇవేనా?.. అని ప్రశ్నించారు.మొత్తంగా.. జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. రేవ్ పార్టీ అని కాంగ్రెస్.. కాదు.. ఫ్యామిలీ పార్టీ అంటూ బీఆర్ఎస్.. మధ్యలో సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. అసలు.. ఫామ్‌హౌస్ పార్టీపై పోలీసులు ఏం తేలుస్తారో చూడాలి. మొత్తంగా దీపావళి ముందు పటాకులు పేలుతున్నాయి. మాటల తూటాలు పేలుతున్నాయి.

# పోలీసులపై ఎందుకీ కక్ష

### రేంవత్ సర్కార్‌కు హరీష్ రావు డిమాండ్

హైదరాబాద్ : పది మంది పోలీసులను సర్వీస్ నుంచి తొలగించడంపై సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని కోరితే కానిస్టేబుళ్లను సర్వీస్ నుంచి తొలగించడం హేయమైన చర్య అని విమర్శించారు. తాను పోలీసు కుటుంబం నుంచి వచ్చానని, పోలీసుల కష్టాలు తనకు తెలుసని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఊదరగొట్టారన్ని÷రైయ్యారు. అధికారం లేకుంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఇంకో మాటనా అని ప్రశ్నించారు. పోలీసుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని, వారి ఆవేదన ఎందుకు అర్థం చేసుకోవడం లేదని నిలదీశారు. భేషజాలు పక్కన పెట్టి టీజీఎస్పీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని అన్నారు. 10 మందిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించు కోవాలని చెప్పారు. సస్పెండ్ చేసిన 39 మంది కానిస్టేబుళ్లను కూడా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని కోరితే 10 మంది కానిస్టేబుళ్లను సర్వీస్ నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హేయమైన చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. నేను పోలీసు కుటుంబం నుండి వచ్చిన. పోలీసుల కష్టాలు నాకు తెల్సు. ఇంట్లో భార్య, బిడ్డలు పడే బాధ నాకు తెలుసు.. అంటూ ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి గారు.. అధికారంలోకి వచ్చాక పోలీసుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నలు గగుప్పించారు. 10 మందిని ఉద్యోగం నుండి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకొని, సస్పెండ్ చేసిన 39 మంది కానిస్టేబుళ్లను కూడా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం' అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

# 400కు పైగా విమానాలకు బాంబు బెదిరింపులు

దేశ వ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేసింది. ఇలాంటి ఘటనలను పరిష్కరించడానికి ఎన్ఐఏ సైబర్ విభాగం బెదిరింపు కాల్స్‌పై సమగ్ర విశ్లేషణ ప్రారంభించింది. బెదిరింపు కాల్స్‌కు వెనుక ఉన్న ఉద్దేశాలను తెలుసుకునే పనిలో పడింది. ఇతర భద్రతా సంస్థలతో కలిసి బెదిరింపు కాల్స్‌పై విచారణ చేపడుతోంది. ప్రధాన విమానాశ్రయాల్లో బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ బృందాన్ని మోహరించింది. బెదిరింపులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రతిస్పందించేలా ఈ బృందం శిక్షణ ఇస్తుంది. అంతేకాదు విమానాశ్రయాల్లో భద్రతా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తుంది. గత కొన్ని రోజులుగా ఇండిగో, ఎయిర్ ఇండియా సహా వందలాది విమానాలకు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. రోజులో కనీసం వంద విమానాలకు ఇలాంటి బెదిరింపు కాల్స్, మెయిల్స్ రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ కారణంగా విమానాలు ఆలస్యం కావడానికి తోడు.. ప్రయాణికుల్లో తీవ్ర భయాలు నెలకొంటున్నాయి. అదే సమయంలో విమానయాన సంస్థలు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి. 'విమానంలో బాంబు పెట్టాం' అని దుండగులు, ఆకతాయిలు పంపిస్తున్న హెచ్చరికలతో విమానాశ్రయాల్లో హైరానా నెలకొంటున్నది. ఏ విమానానికి బాంబు బెదిరింపు వచ్చినా కచ్చితంగా బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ(బీటీఏసీ) ప్రొటోకాల్, అంతర్జాతీయ మార్గదర్శకాల ప్రకారం తనిఖీల ప్రక్రియను చేపట్టాల్సిందే. దీంతో అనేక విమానాలు ఆలస్యమవుతున్నాయి. అప్పటికే ప్రయాణంలో ఉన్న విమానాలను ఉన్నపళంగా వేర్వేరు విమానాశ్రయాలకు దారి మళ్లించాల్సి వస్తున్నది. ఫలితంగా విమానయాన సంస్థలు నష్టపోతున్నాయి. గత తొమ్మిది రోజుల్లో వచ్చిన బాంబు బెదిరింపులకు విమానయాన సంస్థలు దాదాపుగా 600 కోట్లకుపైగా నష్టపోయి ఉంటాయని గతంలో ఓ విమానయాన సంస్థలో పని చేసిన ఓ అధికారి తెలిపారు. సాధారణంగా ఒక డొమెస్టిక్ విమాన సర్వీసుకు అంతరాయం కలిగితే సగటున రూ. 1.5 కోట్లు నష్టం వస్తుందని, అంతర్జాతీయ విమానానికి ఇది దాదాపు రూ. 3.5 కోట్ల వరకు ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి.

# ఆగని బెటాలయిన్ పోలీసుల నిరసన

చేయించడమేనా ప్రజా పాలన అని నిలదీశారు. తమ సమస్యలను తీర్చాలని బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు కొద్దిరోజులుగా చేస్తున్న ఆందోళనలు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే శనివారం భార్యాపిల్లలతో రో÷-డడెక్కిన కానిస్టేబుళ్లపై తెలంగాణ పోలీసు శాఖ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్లలో ఒకే రోజు 39 మందిని సస్పెన్షన్ చేస్తూ అర్ధరాత్రి వేళ ఉత్తర్వులు ఇచ్చింది. తమ సహోద్యోగులు సస్పెన్షన్ గురికావడంతో వారికి బెటాలియన్ కానిస్టేబుళ్లంతా బాసటగా నిలిచారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని బెటాలియన్ల ముట్టడి చేపట్టారు. గంటలకొద్దీ బెటాలియన్ ముఖద్వారం వద్ద నిరసన చేపట్టినా.. కమాండెంట్ పట్టించుకోకపోవడంతో పట్టరాని కోపంతో రో÷-డడెక్కారు. అనంతరం రాత్రి వేళ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అయినప్పటికీ సర్కారులో చలనం రాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ ప్రకారం సోమవారం సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. బెటాలియన్ కానిస్టేబుళ్లు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సెక్రటేరియట్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. సచివాలయం చుట్టూ భారీగా పోలీసులను మోహరించారు. పరిపాలన సౌధం చుట్టూ 163 సెక్షన్ విధించారు. సెక్రటేరియట్ పార్కింగ్ గ్రౌండ్‌లో సుమారు 200 మంది సిబ్బందిని మోహరించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసు వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కాగా, వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారు.

# మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

### వారి వివరాలు వెంటనే ప్రకటించండి

### తప్పు చేసినా ఇంకా బుకాయింపా

### కెటిఆర్ తీరుపై షబ్బీర్ అలీ మండిపాటు

హైదరాబాద్ : మీ బామ్మర్ది ఫామ్ హౌస్‌లో దొరికిన డ్రగ్స్, లిక్కర్, అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు అన్ని బయటపెట్టాలని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. జన్వాడలో కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ ఘటనపై షబ్బీర్ అలీ స్పందించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. . అడ్డంగా దొరికి కూడా బుకాయించడానికి సిగ్గు, శరం ఉందా కేటీఆర్ అంటూ ఘాటు విమర్శలు చేశారు. ముందుగా కేటీఆర్ నార్కో టెస్ట్ చేయించుకోవాలని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. ప్రతి వారం కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీ పెడుతున్నారని పోలీసులకు సమాచారం ఉందని.. పక్కా ఇన్ఫర్మేషన్‌తోనే పోలీసులు దాడి చేశారని తెలిపారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌కు నాకు సంబంధం లేదు అన్నావ్.. హైడ్రా ఎపిసోడ్‌తో నా దోస్త్ ఫామ్ హౌస్ అన్నావ్.. ఇప్పుడేమో మా బామ్మర్ది ఇల్లు అంటున్నావ్.. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్దాలేనని విమర్శించారు. పార్టీలో లీటర్ లిక్కర్, 6 బీర్లు మాత్రమే ఉండాలని ఎక్సైజ్ నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ పార్టీలో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడిందని అన్నారు. చట్టం తెలిసిన వ్యక్తులే తప్పులు చేస్తే పోలీసులు కేసులు పెట్టక పోతే ఏం చేస్తారని నిలదీశారు. జన్వాడ ఫామ్ హౌస్ ఘటనపై త్వరలో వాస్తవాలు అన్ని ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌పై డ్రోన్ ఎగరేసి వాస్తవాలు బయటపెట్టినందుకు చిన్ని పిట్టి కేసులో ఆ రోజు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వం జైల్లో పెట్టింది. అండర్ ట్రయల్ ముద్దాయిగా జైల్లో పెట్టి రేవంత్ రెడ్డిని చంపాలని చూశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు జైల్లో రేవంత్ రెడ్డి హత్యకు కుట్ర చేస్తే.. ప్రజల అతడిని ముఖ్యమంత్రిని చేశారన్నారు. కేటీఆర్ హవాయి చెప్పుల్ నుండి హవాయి జహజ్ వరకు ఎదిగారు. ఈ ఆస్తులన్నీ ఎక్కడి నుండి వచ్చాయో ఆయన ఆస్తులపై ప్రభుత్వం విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసు విచారణలు అన్ని సీఎం క్యాంప్ ఆఫీసులో జరిగాయి.. కేసీఆర్ ఏమైనా జడ్జా అని ప్రశ్నించారు.

# బాలికలకు మెరుగైన వైద్యం అందిస్తాం

**- అస్వస్థతకు గురైన కే.జీ.బీ.వి విద్యార్థులను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించిన మంత్రి**

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికలు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రములోని కే.జి.బి.వి విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పరామర్శించారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముత్తారం మండలంలోని కే.జి.బీ.విలో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది చిన్నారి బాలికలను తరలించి 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని అన్నారు. బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఐవి ఫ్లూడ్స్, స్టెరాయిడైస్ మొదలగు చికిత్సను అందించామని అన్నారు. కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే మెడికల్ హిస్టరీ ఉందని, వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు. ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లి దండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, భవిష్యత్తులో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు

**- కాంగ్రెస్ కౌన్సిలర్లకు మంత్రి శ్రీధర్ బాబు హామీ**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంగా రామగిరి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబును కాంగ్రెస్ కౌన్సిలర్లు నూగిళ్ల మల్లయ్య, భూత గడ్డ సంపత్, తాడూరి పుష్పకళా శ్రీమాన్ కలిసి రామగుండం పేరుతో వచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం రామగుండం పేరుతో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చిందని మంత్రి కి వారు వివరించారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు మార్పు చేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. స్పందించిన మంత్రి రామగిరి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటుకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని వెంటనే ఉన్న కలెక్టర్కు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే రామగుండం తో పాటు మంతిని సుల్తానాబాద్ ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని కాంగ్రెస్ కౌన్సిలర్లు మంత్రికి విన్నవించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విషయంలో పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు సైతం తన దృష్టికి తీసుకువచ్చారని మీరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కాంగ్రెస్ కౌన్సిలర్లకు మంత్రి తెలిపారు. మంత్రి హామీ ఇవ్వడంతో కౌన్సిలర్ కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీధర్ బాబు నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు.

## మల్టిపర్పస్ విధానం రద్దు చెయ్యాలి

**- గ్రామపంచాయతీ సిబ్బందికి 2వ పిఆర్సి వర్తింపజేయాలి**

**- గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపెల్లి రవీందర్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పంచాయతీ సిబ్బందికి 2వ పిఆర్సి వర్తింపజేయాలని వేతనాలు పెంచాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలని సోమవారం గ్రామ పంచాయతీ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి 2వ పిఆర్సి వర్తింపచేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని,గ్రామ పంచాయతీ కార్మికుల పర్మినెంట్, వేతనాల పెంపు, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు తదితర డిమాండ్ల సాధనకై రాష్ట్రంలో 34 రోజుల సమ్మె సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సమ్మెకు మద్దతు ప్రకటించి సమ్మె టెంట్ల వద్దకు వచ్చి పంచాయితీ కార్మికుల పోరాటానికి అండగా నిలిచిందని అన్నారు.కానీ అధికారం వచ్చాక కార్మికుల సమస్యలు పట్టనట్టు వ్యవహరించటం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులను రెగ్యులర్ చేసి కనీస వేతన ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడిపల్లి తిరుపతి,అశోక్,ముస్థాప,దూరిశెట్టి రాజేశం,తిరుపతి,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత

**- బీపీ టాబ్లెట్లు ఇవ్వడం లేదు**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బీపీ టాబ్లెట్లు సైతం అందుబాటులో లేవని ఇవ్వడం లేదని మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆవేదన వ్యక్తంచేశారు. నిత్యం బీపీ టాబ్లెట్లు వాడే ఎందరో రోగులకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉంచడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నిత్యం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తూ వైద్యులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినా వైద్య సిబ్బంది బీపీ రోగులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బీపీ మాత్రల కొరతపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ దృష్టికి తీసుకువెళ్తే నిర్లక్ష్యంగా మాట్లాడారని వాపోయారు. రోగులకు మాత్రలు అందుబాటులో ఉంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టరును కోరారు. కాగా ఈ విషయమై స్పందించిన డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో బీపీ మాత్రలు అందుబాటులో ఉన్నాయని, కావాలనే కైలాసం రాద్ధాంతం చేశారని తెలిపారు.




## రైస్ మిల్లర్లతో ఈపీఎఫ్ అధికారుల సమావేశం

**- కార్మికుల బెనిఫిట్స్ పై అవగాహన**



**సుల్తానాబాద్, అక్టోబర్ 28( ది క్రైమ్ న్యూస్):** కార్మికులకు ప్రభుత్వం ద్వారా లభించే పలు ప్రయోజనాలను జిల్లా నోడల్ మరియు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఏనుగు మోహన్ రెడ్డి, డీకే రావు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం సుల్తానాబాద్ రైస్ మిల్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు ఎర్రవెల్లి పురుషోత్తం రావు, అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రైస్ మిల్లర్లు, లేబర్ లకు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా లేబర్ లకు కలిగే పలు ప్రయోజనాలను వివరించారు. ప్రతి లేబర్, వర్కర్లకు తమ ఈ పి ఎఫ్, ఈ ఎస్ ఐ కలిగి ఉండాలని తద్వారా భవిష్యత్తులో చేకూరే ప్రయోజనాలను వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిధి ఆప్కే నికత్ ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం తిరుపతిరెడ్డి, మిల్లర్లు జైపాల్ రెడ్డి, వినుపాల ప్రకాష్ రావు, కొమురవెల్లి రాములు, కొమురవెల్లి శ్రీకాంత్, పల్ల వాసు, రైస్ మిల్లర్లు లేబర్లు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డిని పరామర్శించిన బండి రమేష్



**కూకట్ పల్లి అక్టోబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల అనారోగ్యానికి గురై మోకాళ్ల కు శస్త్ర చికిత్స చేయించుకున్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు. సోమవారం బాలానగర్ లోని ఆమె నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాలలో యధావిధిగా, చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. నాగిరెడ్డి, దినేష్ కుమార్, శ్రీకాంత్ పటేల్, యుగంధర్, అస్లాం, అరుణ్, నయీమ్, కిట్టు, మధు, అశోక్ తదితరులు పుష్ప రెడ్డి ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సమస్య రహిత డివిజన్గా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**





**కూకట్ పల్లి అక్టోబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనే తన ప్రధాన లక్ష్యమని కూకట్పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధి లోని ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ కాలనీ లో డ్రైనేజీ, విద్యుత్ కు సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన కార్పొరేటర్ పీజేఆర్ నగర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు కు సంబందించిన సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు నేడు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పి.ఎ.సి చైర్మన్ అరెకపూడి గాంధీ, జి.ఎచ్.ఎం.సి అధికారులను పీజేఆర్ నగర్ కాలనీకి తీసుకువచ్చి సమస్యలను వారికి చూపించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, పి.మహేష్, కె.నాగయ్య గౌడ్, సౌందర్య, వాలి నాగేశ్వరరావు, మహేష్, నాగేష్, మధూమ్, కృష్ణ, గోపిచారి, రాజు, బాలు, శ్రీను, తిరుపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం డిపిఆర్కు కెసిఆర్ ఆమోదం

**విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడి**

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** కాళేశ్వరం డీపీఆర్ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై విచారణ సాగింది. ఇందుకు సంబంధించిన దస్త్రాలను కమిషన్కు అందించారు. కాళేశ్వరం డిజైన్లను ÷నైల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్కు సంబంధించిన దస్త్రాలు, మూడు బ్యారేజీల వివరాలను సమర్పించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

# సంపాదకీయం

## డిజిటల్ అరెస్ట్‌లు ..పారాహుషార్..!

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు.వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు అనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

# దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ



### స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు

### ధన త్రయోదశికి ఆఫర్లు ప్రకటించి వ్యాపారులు

హైదరాబాద్ : దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ వచ్చేసింది. దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీ దేవిని ఆడ పడుచులు పూజిస్తారు. తమకు సిరి, సంపదలు కలుగజేయాలని కోరతారు. అన్నింటికి మంచి ధన త్రయోదశి రోజు బంగారం కొనాలన్న కోరిక ఉంది. ధన త్రయోదశికి వ్యాపారులు ఆఫర్లు ప్రకటించారు. పండగ సమయంలో బంగారం, వెండి కొనడం కామన్. పసిడి ప్రియులకు బంగారం లాంటి వార్త. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లోనే.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా కొంచెం తగ్గాయి. అయితే పెరిగినప్పుడు వేలల్లో పెరగడం, తగ్గినప్పుడు మా÷-తరం వందల్లో తగగ్గడం మార్కెట్ పరిస్థితికి అద్దం పడుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, ద్రవ్యోల్బణం, రూపాయితో డాలర్ మారకం విలువ ఆధారంగా బంగారం ధరలో మార్పు జరుగుతుంటుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.73, 590గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణం లో కూడా ఇదేవిధంగా ఉంది. 22 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. విజయవాడ విశాఖపట్టణంలో కూడా ఇదేవిధంగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,590గా ఉంది. కోల్ కతాలో రూ.73,590గా ఉంది. ఢిల్లీలో రూ.73,740గా ఉంది. చెన్నైలో రూ.73,590గా ఉంది. ముంబై, కోల్ కతా, చెన్నైలో మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. ఢిల్లీలో కాస్త ఎక్కువగా ఉంది. రూ.80,430గా ఉంది. వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండిపై రూ.100 పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,06,900గా ఉంది. చెన్నై, కేరళ, విజయవాడ, విశాఖపట్టణంలో ఇలానే ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్ కతా, పుణెలలో కిలో వెండి ధర రూ.97,900గా ఉంది. బెంగళూరులో కిలో వెండి ధర రూ. 96 వేల 900గా ఉంది. ఇకపోతే ధన త్రయోదశి 2024 వచ్చేసింది. హిందువులకు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన ఈ పండగ అక్టోబర్ 29న మంగళవారం జరగనుంది. పవిత్రమైన ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాదంతా శుభం జరుగుతుందని, ఆరోగ్యం, సిరిసంపదలు నిండుతాయని హిందువులు విశ్వసిస్తుంటారు. ప్రత్యేకమైన ఈ రోజున ధన్వంతరీ, లక్ష్మీ దేవి, వినాయకుడు, కుబేర దేవతలను పూజిస్తుంటారు. బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలు కొనుగోలు చేసి దేవుళ్లను పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అయితే ధన త్రయోదశి సందర్భంగా బంగారం కొనే విషయంలో కస్టమర్లు అజాగ్రత్తగా ఉండకూడదు. బంగారం స్వచ్ఛతను క్షుణ్ణంగా తనిఖీ చేసుకున్నాకే కొనుగోలు చేయాలి. కొంతమంది వ్యాపారులు తక్కువ స్వచ్ఛత కలిగిన బంగారాన్ని విక్రయించడానికి ప్రయత్నించే అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఎలాంటి మోసాలకు తావివ్వకుండా మీకు మీరే స్వచ్ఛతను పరిశీలించు కోవడం చాలా ఉత్తమం. అందుకు సులభమైన ఐదు మార్గాలు ఉన్నాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (ఐ÷ూ) హాల్‌మార్క్ బంగారం నాణ్యత పరిశీలనలో అత్యంత విశ్వసనీయమైనది. బంగారం స్వచ్ఛతను ఈ మార్క్ నిర్ధారిస్తుంది. హాల్‌మార్క్‌లో క్యారెట్లలో స్వచ్ఛత, స్వర్ణకారుడి గుర్తింపు వంటి సమాచారం ఉంటుంది. హాల్‌మార్క్ ఉన్న బంగారు ఆభరణాల ప్రతి ముక్కకు ఒక ప్రత్యేకమైన హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ ఉంటుంది. గోల్డ్ ప్రామాణికతను నిర్ధారించడంలో ఈ నంబర్ సహాయపడుతుంది. బిస్ కేర్ యాప్‌ని ఉపయోగించి ఈ నంబర్‌ను ధ్రువీకరించుకోవచ్చు. ఆభరణాల స్వచ్ఛత, రిజిస్ట్రేషన్, హాల్‌మార్కింగ్ సెంటర్ వంటి సమాచారాన్ని మీరే స్వయంగా తెలుసుకోవచ్చు. బంగారం కొనాలనుకునే వారు యాప్ స్టోర్‌లో బీఐఎస్ కేర్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా హెచ్‌యూఐడీని గుర్తించవచ్చు. తద్వారా మీరు కొంటున్న బంగారం నిజమైనదా కాదా అని మీరే నిర్ధారించుకోవచ్చు. ఇందులో స్వర్ణకారుడి వివరాలతో పాటు హాల్‌మార్కింగ్ సెంటర్‌కు సంబంధించిన సమాచారం కూడా ఉంటుంది. బంగారు ఆభరణాలు వివిధ రకాల స్వచ్ఛత స్థాయిలలో ఉంటాయి. నాణ్యతను తరచుగా క్యారెట్‌లలో కొలుస్తారు. సాధారణంగా ధన త్రయోదశి సమయంలో 22 క్యారట్ల బంగారాన్ని ఎక్కువగా కొంటుంటారు. అయితే 24 క్యారెట్ల బంగారం ఎక్కువ నాణ్యత కలిగివుంటుంది. బంగారం నాణ్యతను అక్కడికక్కడే వేగంగా గుర్తించేందుకు అయస్కాంతాన్ని ఉపయోగించవచ్చు. నిజమైన బంగారం అయస్కాంతానికి అతుక్కోదు. ఒకవేళ అతుక్కున్నా అటు ఇటు కదలాడినా అది స్వచ్ఛమైనది కాదని అనుమానించవచ్చు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే బంగారు బరువు, క్యారెట్, హాల్‌మార్క్ ధృవీకరణతో కూడిన పూర్తి బిల్లును నగల వ్యాపారి నుంచి తీసుకోవాలి. భవిష్యత్తులో అమ్మకాలు లేదా విక్రయాల విషయంలో ఈ బిల్లు ఉపయోగపడుతుంది.

## జగన్ చేయి పట్టుకునోళ్లంతా పాతాళానికే

### షర్మిలకు ఇచ్చిన 200కోట్లపై ఇడి ఎందుకు స్పందించదు

### మాజీమంత్రి, టిడిపి నేత యనమల సూటి ప్రశ్న

అమరావతి : తల్లి, చెల్లిపై కేసులేయడంతో వైకాపా అధ్యక్షుడు జగన్ పాతాళంలో కూరుకు పోయారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఆయన చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అని ఎద్దేవా చేశారు. ఆస్తుల వివాదం కాదు.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని పేర్కొన్నారు. చివరికి జగన్ తన సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేశారన్నారు. షర్మిలకు ఇచ్చిన రూ.200 కోట్లు ఆయనకు ఎక్కడివని ప్రశ్నించారు. రూ.200 కోట్లు ఇచ్చానని పేర్కొన్నా.. ఐటీ, ఈడీ ఎందుకు స్పందించట్లేదన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌సీఎల్‌టీలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయారన్నారు. ..ఒక ఆర్థిక నేరస్థుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేంటి? ఇప్పటికే అనేక మంది వైకాపాను వీడుతున్నారు. భవిష్యత్తులో జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటి కలే. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయం. పాత కేసులకు తోడు కొత్త కేసులు ఆయనపై సిద్ధంగా ఉన్నాయని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవని.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే తాజా ఉదాహరణ అని యనమల రామకృష్ణుడు అన్నారు. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు, జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది ఆస్తుల వివాదం కాదని.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని.. చివరికి జగన్ తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశారంటూ మండిపడ్డారు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పద మన్నారు. షర్మిలకిచ్చిన రూ.200 కోట్లు జగన్‌కు ఎక్కడివని ప్రశ్నించారు. 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఇప్పటికీ ఐటీ, ఈడీ ఎందుకు స్పందించడంలేదని అడిగారు. గత నాలుగైదు రోజులుగా పుంఖానుపుంఖాలుగా జగన్ అక్రమాస్తుల రగడ మీడియాలోనే కాదు, పబ్లిక్‌గా జరుగుతుంటే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల్లో కదలికలేవి అని నిలదీశారు. క్విడ్ ప్రో కో 1.0, క్విడ్ ప్రో కో 2.0 ప్రో కో కేసులన్నీ ఇప్పటికైనా ఒక కొలిక్కి తేవాలని.. ఒక ఆర్థిక నేరస్తుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేమిటని అన్నారు. 136 డిశ్చార్జి పిటిషన్లు వేసి తనపై కేసుల విచారణను ముందుకు సాగకుండా ఆర్థిక ఉగ్రవాది ఇలా న్యాయవ్యవస్థకే కొరుకుడు పడని కొయ్యగా మారితే, దర్యాప్తు సంస్థలకే పెను సవాళ్లు విసురుతుంటే భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదమన్నారు. భారత శిక్షాస్మృతికే అవమానమన్నారు. కుటుంబ యుద్ధం - అక్రమాస్తుల కోసం సిగపట్లు - జగన్ పొలిటికల్ సూసైడ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే అనేక మంది వైసీపీని వీడుతున్నారని.. సురక్షిత ఆశ్రయం కోసం వేరే పార్టీల్లో చేరుతున్నారని అన్నారు. ఇక భవిష్యత్తులో జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటికలే అని.. అందుకే ఎవరికి వారు దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న ఆరాటంతో ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్‌గా పోటీబడి వైసీపీ నుంచి దూకేస్తున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సగం మునిగిపోయిన నావ, పూర్తిగా మునిగిపోకముందే అందరూ దూకేయడం బెటర్ అని ఉచిత సలహా ఇచ్చారు. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయమని.. పాత కేసులకు తోడు కొత్త కేసులు అనేకం ఆయన్ని మింగేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో జగన్‌తో ఉంటే అది ఆత్మహత్యాసదృశ్యమే అంటూ వ్యాఖ్యలు చేశారు. కొడుకుగా తల్లిదండ్రులను మోసం చేశాడు. అన్నగా చె÷-లలెల్లకు మోసం చేశాడు. పార్టీ పెట్టి నాయకులను, కార్యకర్తలను మోసం చేశాడు. అధికారం చేపట్టి అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడని అంటూ మండిపడ్డారు. అవినాష్ రెడ్డిని కాపాడటం కోసం సొంత చిన్నాన్న కుటుంబాన్నే మోసం చేశారన్నారు. చిన్నాన్నను కిరాతకంగా హత్య చేసిన హంతకులకు రక్షణ కల్పించడమే కాదని.. ఆ పాపంలో తానూ భాగస్వామి అయ్యారన్నారు. చిన్నమ్మ సౌభాగ్యమ్మ, చెల్లి సునీత ఉసురు పోసుకున్నారని.. వాళ్ల కన్నీళ్లే వైసీపీకి శాపాలయ్యాయన్నారు. ఇప్పుడు ఏకంగా తల్లిని, చెల్లిని ఏడిపిస్తున్నాని.. సీఎంగా గత ఐదేళ్లలో 8 లక్షల కోట్ల అవినీతి కుంభకోణాలు చేశారంటూ యనమల రామకృష్ణుడు ఆరోపణలు గుప్పించారు.

## ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో మంత్రి లోకేశ్ బిజీబిజీ

### టెస్లా సీఎఫ్‌ఓతో భేటీ..


### పెట్టుబడులపై సుదీర్ఘ చర్చ

అమరావతి : పెట్టుబడల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పర్యటన సాగుతోంది. అమెరికాలోని ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో మంత్రి బిజీబిజీగా గడుపుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులపై వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలతో నిమగ్నమయ్యారు లోకేష్. రాష్ట్రానికి వీలైనన్ని పరిశ్రమలు తీసుకురావాలన్న లక్ష్యంతో లోకేష్ టూర్ కొనసాగుతోంది. టెస్లా కేంద్ర కార్యాలయాన్ని సందర్శించిన లోకేష్.. టెస్లా సీఎఫ్‌ఓ వైభవ్ తనేజాతో సమావేశమయ్యారు. ఈవీ రంగానికి అనంతపురం అనుకూలమైన ప్రదేశం పెట్టుబడులు పెట్టండి అంటూ టెస్లా కంపెనీని కోరారు. స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించాలని కోరారు. అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలమని చెప్పారు. దీనిపై టెస్లా సీఎఫ్‌ఓ వైభవ్ తనేజా సానుకూలంగా స్పందించారు. అలాగే రాస్ పెరోట్ జూనియర్‌తో ఏపీ మంత్రి భేటీ అయ్యారు. ఆపై డల్లాస్‌లో పెరోట్ గ్రూప్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తోనూ మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. కాగా.. టెస్లా కేంద్ర కార్యాలయ సందర్శన కోసం లోకేష్ ఆస్టిన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో మంత్రికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేషల్ మీడియాతో మాట్లాడిన ఆయన.. టెస్లా కంపెనీని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చే కృషి కొనసాగుతుందని, ఈ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని చెప్పారు.

## జంటయుగాల కేళి.. దీపావళి

### గురువారం దీపావళి

'దీపావళి' అంటే దీపాల వరుస అని అర్థం. ఈ రోజున ప్రజలంతా దీపాలను వెలిగించి, శ్రీకృష్ణుడికి సమర్పించి, ఆపై వాటిని ఇంట్లోగానీ లేదా ఇంటి ప్రాంగణంలో గానీ వరుసలలో అమర్చుతారు. హైందవ సంప్రదాయంలో కొన్నిచోట్ల దీపావళి పండుగను నూతన సంవత్సర దినంగా కూడా పాటిస్తారు. దీపావళి వెనుక పురాణోక్తమైన కథలు ఎన్నో ఉన్నాయి. త్రేతాయుగంలో రావణాసురుణ్ని సంహరించిన తర్వాత శ్రీరామచంద్రుడు అయోధ్య నగరంలోకి ప్రవేశించి, సింహాసనం అధిష్ఠించిన పర్వదినం ఇదే! ద్వాపరంలో అల్లరి పిల్లవాడైన శ్రీకృష్ణున్ని యశోదమ్మ రోలుకు కట్టేయడం, చిన్ని కృష్ణుడు.. ఊపున బోయి మానులను కూల్చిన లీలను ప్రదర్శించిన రోజూ ఇదే. శ్రీకృష్ణ ఇష్టసఖి సత్యభామ.. నరకాసురుణ్ని సంహరించిన సందర్భంగా దీపావళి చేసుకుంటున్నాం. శ్రీరామచంద్రుడు అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంలో 'సోదరుడైన భరతుడు ఆహ్వానించగా, ఉత్సవ శోభితమైన అయోధ్యలో శ్రీరామచంద్రుడు ప్రవేశించాడు' అని శ్రీమద్భాగవతం పేర్కొన్నది. ఆనాటి ఉత్సవమే నేటికీ దీపావళిగా కొనసాగుతున్నది. రాముడి రాకతో అయోధ్యవాసులు ఎంతగా పరవశించిపోయారంటే, గాఢనిద్ర నుండి అప్పుడే స్పృహలోకి వచ్చినట్లు వారంతా భావించారు. వీధులన్నిటినీ విశేషంగా అలంకరించి, ఇంటి ముంగిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి, వీధి చివర్లలో అరటి తోరణాలను కట్టారట. మంగళకరమైన వాద్యాలతో దేవాదిదేవుడైన శ్రీరామచంద్రుడిని నగరంలోకి స్వాగతించారట.



ఆధ్యాత్మికం

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యం

- సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు లాభాలు పెంచేందుకు పైలట్ ప్రాజెక్ట్ రూపొందిస్తున్నాం
- చివరి గింజ వరకు మద్దతు ధరపై పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు
- దీపావళి నుంచి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం
- మంథని మార్కెట్ యార్డ్, ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని మార్కెట్ యార్డ్, ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సాంకేతిక పరంగా సమస్యలు ఉన్న రైతులకు కూడా త్వరలోనే 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. గత ప్రభుత్వాల కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం ఇప్పటికే రుణమాఫీ చేసిందని అన్నారు. ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ అనుసంధానం కాకపోవడం వల్ల కొన్ని సాంకేతిక కారణాలతో కొంతమందికి పెండింగ్ ఉందని, వ్యవసాయ శాఖ మంత్రి వాటిని పరిష్కరిస్తున్నారని త్వరలోనే వీరికి రుణమాఫీ అందుతుందని, రుణమాఫీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రైస్ మిల్లుల్లో రైతులకు ఎవరైనా తరుగు పేరిట కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.రైతుకు మద్దతు ధర విషయంలో ఎటువంటి నష్టం కలగకుండా పౌర సరఫరాల సంస్థ, మార్కెటింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. రైస్ మిల్లుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, రైతులకు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తూ రైస్ మిల్లులు పని చేయాలని మంత్రి కోరారు.ప్రభుత్వ హయాంలో రైతులకు కరెంట్ ఇబ్బందులు లేకుండా అవసరమైన సబ్ స్టేషన్ లను ఏర్పాటు చేసుకున్నామని, మోటార్లకు కరెంట్ ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. డిజిటల్ ఫార్మింగ్, డ్రోన్ ఫార్మింగ్ పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని, ముందుకు వచ్చే గ్రామాలలో ఈ కార్యక్రమం అమలు చేస్తామని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని రైతులకు ఎలా అధికంగా లాభాలు రావాలి, ఉత్పత్తి ఎలా పెంచాలి అంశాలను పరిశీలిస్తూ డ్రోన్ ఫార్మింగ్ అమలుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతుల సమాచారం తెలుసుకొని సాంకేతికంగా ఉత్పత్తి పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సూచనలు సలహాలు అందిస్తామని అన్నారు.మార్కెట్ యార్డులో ఉన్న గోదాముల సామర్థ్యం పెంపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రారంభించామని, మిగిలిన పనులు కూడా ఆర్థిక వ్యవస్థను బాగు చేస్తూ గ్యారెంటీ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలు మంచి చదువులు చదువుకునేందుకు సమీకృత విద్యాలయాలు నిర్మిస్తున్నామని, కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ఇవి ఉంటాయని, దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తున్నామని, గ్రామ సభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామని, ఇండ్లు ఉన్నవారికి మంజూరు చేసే ప్రసక్తే లేదని, నిరుపేదలకు మాత్రమే మొదటి దశలో అందిస్తామని, గ్రామ సభలలో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో రాష్ట్ర మంత్రివర్యులు వెంట సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణిలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ కార్యాలయంలో సోమవారం సింగరేణి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరిగాయి. డివిజన్ యాజమాన్యం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ జీఎం ఎల్.వి.సూర్య నారాయణ ముందుగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం, డైరెక్టర్ ఆఫ్ చీఫ్ విజిలెన్స్ అధికారి ఆదేశాల మేరకు నేటి నుండి నవంబర్ 3 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం విజిలెన్స్ వారోత్సవాలు జరుపు కుంటున్నా మన్నారు. ఈ ఏడాది 'సమగ్రత సంస్కృతి: దేశ పురోభివృద్ధి' అనే నినాదంతో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరగనున్నా యన్నారు. కంపెనీలో బొగ్గు రవాణా, వెహికల్ ట్రాకింగ్ సిస్టం, వస్తువు కొనుగోలులో రివర్స్ టెండరింగ్ మొదలైన వాటిలో ఆన్ లైన్ బుకింగ్ తదితర వాటిలో ఆధునిక సాంకేతిక విధానం ద్వారా ఎలాంటి అవకతవకలు జరగకుండా సంస్థ పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తోందనీ తెలిపారు. సింగరేణి సంస్థలో వివిధ పోస్టుల భర్తీ కోసం నిర్వహించే పరీక్షల్లో, దేశంలో ఎక్కడా లేని విధంగా చేసి, అదే రోజు ఫలితాలను ప్రకటించడం సింగరేణి సంస్థకు మాత్రమే చెల్లిందని వ్యాఖ్యానించారు. అవినీతి గురించి తెలిసి మౌనంగా ఉండటం పరోక్షంగా దానికి దోహదం చేసినట్లేనన్నారు. ప్రతీ ఒక్కరూ లంచం ఇవ్వను, లంచం తీసుకోను అని దృఢంగా నిర్ణయించుకుని అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. అవినీతి రహిత సింగరేణిగా ముందు వరుసలో నిలుపడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ, ఎక్కడైనా తప్పు జరిగితే, సంబంధిత అధికారులకు తెలియపరుచాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జి. రవీందర్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఎస్ఇ పర్చేజ్ పండరీనాద్, ఐటి మేనేజర్ నారాయణ, సీనియర్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ద్రోహి మాధవరం కృష్ణారావు

- దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలువు
- పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ ఓట్లు బిజెపికి వేయించింది నిజం కాదా!
- హైడ్రా ముసుగులో బిఆర్ఎస్ - హై డ్రామా: శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి అక్టోబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నీకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సుద్దపూస మాటలు మానుకోవాలని, చెరువుల అభివృద్ధి పేరుతో చెరువు స్థలాలను మాయం చేసి, అక్రమంగా సంపాదించింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ లోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధి పేరుతో వస్తే రాజీనామా చేయాలని సవాల్ విసురుతున్న నువ్వు గతంలో నీకు టిడిపి వాళ్ళు ఓట్లు వేసి గెలిపిస్తే నువ్వు కూడా అభివృద్ధి పేరుతోనే కదా టిఆర్ఎస్ పార్టీలోకి పోయావు అప్పుడు నువ్వు రాజీనామా చేసావా అని ప్రశ్నించారు. అసలు నీకు దమ్ముంటే గత ఎన్నికల్లో 95 శాతం అభివృద్ధి జరిగిందని ఎన్నికల్లో కి వెళ్ళి ప్రజలు నిన్ను నమ్మి గెలిపించారు, సరే అదే మాట ఇప్పుడు చెప్పి రాజీనామా చేసి ఇప్పుడు ఎన్నికల్లోకి రా, ఎమ్మెల్యే పదవి కి రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. అసలు నువ్వు నమ్ముకున్న పార్టీని మోసం చేసి టిఆర్ఎస్ లో చేరలేదా? ఇది ప్రజలకు తెలియదా? అని అన్నారు. అభివృద్ధికి విఘాతం కలిగిస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శలు చేస్తే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు భవిష్యత్తులో రాజకీయ పుట్టగతలే ఉండవని అన్నారు. తెలంగాణ రాష్ట్రన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఉద్యమకారుల పై అక్రమ కేసులు పెట్టించి ఉద్యమకారులను అణిచివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బిజెపి కాంగ్రెస్ ఒకటేనని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కేడర్‌తో బిజెపికి పని చేయించి ఓట్లు వేసి టిఆర్ఎస్ అభ్యర్థికి మోసం చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఎవరు ఏ విధంగా రాజకీయాల్లో రాణిస్తారో కాలమే నిర్ణయించిందని దాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గమనించాలన్నారు.



## హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాచకులకు నిత్యావసర సరుకుల పంపిణీ





**కూకట్ పల్లి అక్టోబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్ కాలనీలలో ఉంటూ భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వృద్ధ మహిళలకు హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ సహకారంతో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య కు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని సంస్థ వారిని కోరారు. కార్యక్రమంలో భారత్ గౌడ్, నరసింహులు, మల్లీశ్వరి, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, అమూల్య, తదితరులు పాల్గొన్నారు.ద

## రుడా పేరు మార్చాలని మంత్రికి వినతి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగుండం అర్బన్ డెవలపమెంట్ మెంట్ అథారిటీ(రుడా) పేరు మార్చి పెద్దపల్లి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ గా నామకరణం చేయాలని మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సోమవారం పెద్దపల్లికి వచ్చిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ పుడాగా మార్చి జిల్లా కేంద్రంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పెద్దపల్లి అస్తిత్వాన్ని కాపాడాలని కోరారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సుడా వలె రామగుండం కార్పోరేషన్ పరిదిలో పుడా ఏర్పాటు ప్రజల ఆకాంక్ష అని, గతంలో ఉన్న ప్రతిపాదనల మేరకు రుడా స్థానంలో పుడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు




**మణుగూరు, అశ్వాపురం, (ది క్రైమ్ న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి భాణా సంచా కాల్చి మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అశ్వాపురం పీ హెచ్ సీ లో రోగులకు, సీతారాంపురంలో నీ మానవీయ, మండల కేంద్రము లోని ఆరిఫా రోష్ని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక పీ ఏ సీ ఎస్ అధ్యక్షుడు తుక్కానీ మధుసూదన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మాదినేని రాంబాబు, కాకా రాములు, బట్టా సత్యనారాయణ, బచ్చు వెంకటరమణ, తూము వీరరాఘవులు, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటానికి యువత సిద్ధం కావాలి

### ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తిరుమలై రామన్




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి వర్క్షాప్ రెండవ రోజు ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తిరుమలై రామన్ హాజరై మాట్లాడుతూ మూడవసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా పాలను కొనసాగిస్తుందని దీనికి వ్యతిరేకంగా దేశ యువత పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భారత దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు జరుగుతున్నాయని అఖిలభారత యువజన సమైక్యగా ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు. రెండు రోజులపాటు 26 జిల్లాల ప్రతినిధులు హాజరై వర్క్ షాప్ లో అనేక క్లాసులు విని రేపటి ఉద్యమానికి సన్నద్ధమైన యువతకు ఉద్యమ అభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలీవుల కాద్రి అధ్యక్షులు వహించగా ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర నిర్ల కంటి శ్రీకాంత్ లింగం రవి ఆరేపల్లి మానస్ కుమార్ మార్కాపూర్ సూర్య శంకర్ పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ చిరు వ్యాపారులకు సమన్యాయం జరిగేలా చూడాలి

- అభివృద్ధి సుందరీకరణ పేరిట చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టడం సరైనది కాదు
- చిరు వ్యాపారులకు న్యాయం జరగకపోతే బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన జి.ఎం కార్యాలయం ముట్టడిస్తాం - రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్యను తీసుకుపోతాం
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామగుండం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థ అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చిరు వ్యాపారుల ఇబ్బంది పెడుతుందని పూట గడవడం కోసం ఇతర ప్రాంతాల నుంచి ఎన్నో సంవత్సరాల క్రితం ఇక్కడికి వచ్చి చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నావారి జీవితాలు ఆగమ్యగోచరంగా గందరగోళంగా మారాయని సింగరేణి సంస్థ చిరు వ్యాపారులకు సమన్యాయం జరిగేలా చూడాలని లేదంటే బిఆర్ఎస్ పార్టీ చిరు వ్యాపారులకు అండగా నిలుస్తుందని వారి తరఫున పోరాటం చేస్తుందని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం గోదావరిఖని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంలోని హనుమాన్ నగర్ శివాజీ నగర్ గాంధీనగర్ ఓల్డ్ అశోక్ టాకీస్ తదితర ఏరియాల్లో చిరు వ్యాపారాలు చేసుకుని జీవిస్తున్న వ్యాపారులు ముందస్తు సమాచారం లేకుండా వారికి ఎలాంటి సమయం ఇవ్వకుండా దౌర్జన్యంగా వారి దుకాణాలను కూల్చడంతో వ్యాపారస్తులు ఆవేదన చెందుతున్నారని భయ భ్రాంతులకు గురైతున్నారని అన్నారు చిరు వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా వారి దుకాణం కూల్చివేయడం ఎంటని ప్రశ్నించారు. వ్యాపారాలు చేసుకుంటేనే బతికే పేద కుటుంబాలను రోడ్డుమీద పడేయడం సింగరేణి సంస్థకు ఎంతవరకు న్యాయమన్నారు. చిరు వ్యాపారస్తులకు న్యాయం జరగకపోతే బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాడుతామని జిఎం కార్యాలయం ముట్టడి చేపడతామని రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యను తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు. పదేళ్ల కెసిఆర్ నాయకత్వంలో 100 కోట్ల నిధులతో రామగుండం కార్పొరేషన్ లో త్రాగు నీరు డ్రైనేజీ సమస్యలను తీర్చడం జరిగిందన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో రామగుండం కార్పొరేషన్ లో మౌలిక సదుపాయాల కల్పన కోసం తమ వంతు ల కృషి చేశామని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతంలో కాలనీల్లో



నెలకొన్న త్రాగునీరు సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు ఇక్కడి ప్రజల జీవితాల్లో వారి జీవన విధానంలో వెలుగు నింపే కార్యక్రమాలు తీసుకొని ముందుకు పోతే బాగుంటుందని చెప్పారు. ఎన్నికల సమయంలో మేం గెలిస్తే మార్పు తీసుకొస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాకా చిరు వ్యాపారుల దుకాణాలు కుల్చడం వారిని రోడ్డున పడేయాడమేనా మీరు తెచ్చిన మార్పా అని ప్రశ్నించారు. ఈ విలేఖరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్ పాముకుంట్ల భాస్కర్ బాదె అంజలి అచ్చే వేణు నారాయణదాసు మారుతి చల్లగురుగుల మెగిళి చెలకలపల్లి శ్రీనివాస్ ఆడప శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ మహేందర్ శేషగిరి వెంకన్న చింటూ నిట్టూరి రాజు నీరటి శ్రీనివాస్ శ్రీనివాస్ రాజ్ కుమార్ మహేందర్ శేషగిరి పాల్గొన్నారు.

# వారసంతలో నిలువు దోపిడీ...

- గుత్తేదార్ నిర్ణయించిందే ధర ? - మేక, గొర్రె ధర చిన్నదైనా, పెద్దదైనా గుత్తేదారుకు మాత్రం అక్షరాల 250 రూపాయలు చెల్లించవలసిందే.. - గతంలో లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి, బినామీలతో కథ నడిపిస్తున్న గుత్తేదారు ? - గుత్తేదార్ నిర్ణయించిందే ధర ?

**జమ్మికుంట అక్టోబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం నిర్వహించే వారసంతా లో మేకలు, గోర్లు, పశువుల క్రయవిక్రయాలు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జమ్మికుంట పట్టణంలో జరుగుతాయి. ఇదే అదునుగా చేసుకున్న గుత్తేదారులు అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను రైతులను నిండా ముంచుతున్నారు. గతంలో మున్సిపాలిటీకి చెల్లించవలసిన టెండర్ రుసుమును చెల్లించకుండా, వారి బినామీలతో టెండర్లు వేసి, రసీదు ధర వారే నిర్ణయించి ఈ ప్రాంత ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. ఈ సంతలో మేకలు ప్రజలు 250 రూపాయలుగా ధర ఎవరు నిర్ణయించారు ఎందుకు ఇంత అధికంగా వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే మేము 40 నుండి 50 లక్షల వరకు మున్సిపాలిటీకి చెల్లిస్తున్నామని వారిపై ఎదురుదాడికి దిగుతున్నారు. గుత్తేదారులు ఇంత అధికంగా వసూలు చేయడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా ఇదేమీ పట్టనట్టు వారసంత నిర్వాహకులు మేము నిర్ణయించిన ధర తగ్గేదే లేదు అన్న చందంగా వసూలు చేస్తూనే ఉన్నారు. ఈ వారసంత పై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి ఈ దోపిడీని అరికట్టాలని ఈ ప్రాంత ప్రజలు, రైతులు కోరుతున్నారు.



# ముత్తారం కెజిబివిని సందర్శించిన పలు శాఖల అధికారులు



**ముత్తారం.అక్టోబర్.28.(ది క్రైమ్ న్యూస్):** ఆదివారం సాయంత్రం కేజీబీవీ విద్యాలయంకు చెందిన 54 మంది విద్యార్థులకు ఒక్కసారిగా విపరీతమైన దగ్గు వచ్చి అస్వస్థతకు గురయ్యారు.వీరిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ సంఘటనకు గల కారణాలకై పలు అధికారులు సోమవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. ముందుగా కెజిబివి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ ఆర్.అనూషవంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందించిన భోజనాన్ని తనిఖీ చేశారు. బియ్యం నమూనాలను సేకరించారు. అనంతరం విద్యార్థినీలతో మాట్లాడి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అనే విషయంపై ఫుడ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ ఆర్. అనూష ఆరా తీశారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ అన్నప్రసన్న పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల పరిసరాల్లో అపరిశుభ్రత వాతావరణం లేకుండా చూసుకోవాలని, చెత్తా చెదరాన్ని గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని, పాఠశాల సమీపంలో ఉన్న ఇంకుడు గుంత వద్ద మురుగు నీరు దుర్వాసన వస్తున్న నేపథ్యంలో వెంటనే అక్కడ శుభ్రం చేయించాలని సూచించారు. విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడంపై అధికారులు పలు విషయాలను సేకరించి ఉన్నతాధి కారులకు నివేదించనున్నట్లు తెలిపారు. సందర్శించిన వారిలో ఎంపిడిఓ సురేష్,మండల వైద్యాధికారి డాక్టర్అమరేందర్రావు,ఎంఇఓఓదెలు,ఆర్డబ్ల్యూఎస్ కీర్తన, ఎంపిఓ కిరణ్, తదితరులున్నారు.

# దివ్యాంగులకు వీల్ చైర్ వితరణ



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** పుట్టుకతోనే వైకల్యం బారిన పడి నడవలేక అవస్థలు పడుతున్న మండలంలోని అన్నాదమ్ములకు ఓ దాత వీల్ చైర్లు అందించి మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన సొంత అన్నదమ్ములు అరుణ్, అరవింద్ లు వైకల్యంతో నడవలేని పరిస్థితుల్లో దైనందిన కార్యక్రమాలు నిర్వహించేందుకు అవస్థలు పడుతున్నారు. వారి దఅవస్థలను గమనించిన గ్రామస్తులు కొరవి మండలానికి చెందిన సామాజిక కార్యకర్త రఘుకు దివ్యాంగుల పరిస్థితిని వివరించారు. స్పందించిన రఘు జర్మనీలో ఉండే కిషోర్ న్ సంప్రదించి ఆయన చేయూతతో వీల్ చైర్లు సమకూర్చాడు. సోమవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో దివ్యాంగులకు వీల్ చైర్లు వితరణ చేశాడు. రఘు స్పందించిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింత మల్ల యాకన్న, సురేష్, అనిల్, యాకన్న, రాజేష్, గౌస్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయండి

- రాష్ట్ర మున్నూరు కాపు యువత అధ్యక్షుడు బండి సంజీవ్ పటేల్



**ముత్తారం.అక్టోబర్.28.(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలంలోని బంధంపల్లి గ్రామంలో గల స్వరూప గార్డెన్ నవంబర్ 3 న నిర్వహించనున్న పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని బిసి సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య పటేల్ పిలుపు నిచ్చారు.ఈ మేరకు ముత్తారం మండల కేంద్రంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర యూత్ అధ్యక్షుడు బండి సంజీవ్ పటేల్ ఆవిష్కరించారు.ఆత్మీయ సమ్మేళనానికి మున్నూరు కాపు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గాదం శ్రీనివాస్ పటేల్, శేరు స్వామి పటేల్, నిమ్మతి రమేష్ పటేల్, గాండ్ల మధు పటేల్, రాజ్ కుమార్ పటేల్, కోటి పటేల్, రవి పటేల్, తదితరులున్నారు.

# సుల్తానాబాద్‌లో కార్తీక నగర సంకీర్తన...పాల్గొన్న భక్తులు





**సుల్తానాబాద్, అక్టోబర్ 28( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ సాంబశివ దేవాలయం నుండి చేపట్టిన నగర సంకీర్తనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమికి ముందు నుండే ఆశ్వీజ పౌర్ణమి నుండి కార్తీక పౌర్ణమి వరకు ఈ నగర సంకీర్తన సాంబశివ దేవాలయం పూజారి పారువెల్ల రమేష్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతుంది.. పూజారి రమేష్ శర్మ కార్తీక దీపం జ్యోతిని పట్టుకొని రాగా పలువురు దంపతులు ఆ జ్యోతిలో వత్తులు వేసుకొని మొక్కుకోవడం ఆనవాయితీగా వస్తుంది.. కాగా సోమవారం రామ ఏకాదశిని పురస్కరించుకొని పూజారి రమేష్ శర్మ కుమారుడు సాయి ప్రణయ్ శర్మ దీపం జ్యోతిని తీసుకొని రాగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. నగర సంకీర్తన అనంతరం శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత పురాణం శ్రావణం చెప్పారు. పూజారికి భక్తులు, దంపతులు దీప దానం చేసి ఆశీర్వచనం పొందడం జరిగింది.. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.... ఈ కార్యక్రమంలో పాత వాడలో గల శివాలయం పూజారి వల్ల కొండ మహేష్ శర్మ , భక్తులు బండి రామ్మోహన్, కొమురవెల్లి భాస్కర్, అంజయ్య ,సత్యం, శ్రీనివాస్, పైడ ఆంజనేయులు, మహిళలు పారువెళ్ల కళ్యాణి, వైష్ణవి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతకు దళిత నాయకుల సన్మానం



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కెడిసిసి చైర్మన్ అలువాల కోటి బిఆర్అంబేద్కర్ నేషనల్అవార్డును హైదరాబాద్లో అందుకున్న సందర్భంగా దళిత నాయకులు అలువాల కోటిని ఘనంగా సన్మానించి అంబేద్కర్ ఆశయ సాధనలో శ్రమించి ఎన్నో పదవులు అధిరోహించి, మరెన్నో అవార్డులు అందుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు రెడ్డిగాని రాజు, సముద్రాల లక్ష్మన్, మచ్చా రాజేశం, జేరుపోతుల మధు, కొంద్ర సంపత్, పొన్నాలచిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట మార్కండేయ గుడి అభివృద్ధి పనులకు విరాళం అందించిన కందికట్ల రాజేష్



**ఎండపల్లి, అక్టోబర్28(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తకోట గ్రామ మార్కండేయ స్వామి గుడి నిర్మాణ, అభివృద్ధి పనుల నిమిత్తం గోడిశాలపేట శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు కందికట్ల రాజేష్ సోమవారం రూ.10,005/- రూపాయలు విరాళంగా అధ్యక్షుడు నడిమెట్ల పురుషోత్తంకు అందించి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాసరి భీమయ్య, కోశాధికారి నడిమెట్ల హన్మండ్లు, ముఖ్య సలహాదారు ఎనగంటి శ్రీనివాస్, బూట్ల సత్తయ్య, గాజుల జనార్ధన్, నడిమెట్ల సత్తయ్య, గుండేటి శంకరయ్య, సిరిపురం శ్రీనివాస్, గుండేటి మల్లయ్య, సామల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# టెండర్లు పిలిచి త్వరగా పనులు చేపట్టండి

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డీ కాలనీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు.నియోజకవర్గంలోని శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, వంటగదుల నిర్మాణ పనులకు 4.90కోట్ల రూపాయలు మంజూరైనట్టు అధికారులకు వెల్లడించారు. ఆయా పనులు చేపట్టేందుకు వీలుగా వెంటనే టెండర్లు ఆహ్వానించాలని, అర్హులైన టెండరుదారులకు పనుల కాంట్రాక్ట్ అప్పగిస్తూ వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకొని,పనుల్లో నాణ్యత లోపించకుండా ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని,నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించాలని ఎమ్మెల్యే



కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కరీంనగర్ పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్లు చంద్రశేఖర్, భూమేశ్వర్, సిరిసిల్ల డీఈలు మంజుభార్గవి, రవి ప్రసాద్, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పదేళ్ల పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకోని బిఆర్ఎస్ నేతలు

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని ఊటూరు గ్రామాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మార్నింగ్ వాక్ లో బాగంగా సందర్శించి గ్రామంలోని వివిధ వార్డులు, కాలనీల్లోని రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పంచాయతీల ప్రగతి కుంటుపడిందని, పదేళ్లు గ్రామాల అభివృద్ధికి ప్రజల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోకుండా నిద్రపోయిన గులాబీ నేతలు ఇప్పుడు సమస్యల గురించి వల్లవేయడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ఊటూర్ పాఠశాలలో అనేక సమస్యలును తన దృష్టకి ఎందుకు తీసుకు రాలేదని ఆ గ్రామ పెద్దలను ప్రశ్నించారు.సమస్యలను ప్రత్యక్షంగా చూసేందుకు ఒక్కసారైనా పాఠశాలకు రమ్మని పిలవలేదని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమకూర్చడం, భవిష్యత్ తరాల కోసం పాఠశాలలను అభివృద్ధి పర్చడమే కాకుండా వాటిని అద్భుతంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదలకు గృహాలు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్. వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బొంగోని సునీల్, పార్టీ నాయకులు గోపు శ్రీనివాస్ రెడ్డి, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, పల్లె సత్యనారాయణ రెడ్డి,



కనుకం సంపత్, దొమ్మాటి మల్లేష్, రామగిరి మల్లేష్, శివారెడ్డి, వి.శంకర్, కనుకుంట్ల నర్సయ్య, జంగ శ్రీధర్, కె.భూంరెడ్డి, ఎం.శంకర్, ఎం.శ్రీనివాస్, డి.రాజేశం, ఎం సదయ్య,కె.గణపతి, పి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన కొణిజర్ల అన్నవరం విద్యార్థులు

## - యోగా శిక్షకురాలు లేడిబోయిన ఝాన్సీ లక్ష్మికి అభినందనల వెల్లువ





**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అన్నవరం గ్రామానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టారు..దీంతో విద్యార్థులకు తర్ఫీదును అందించిన యోగ శిక్షకురాలు లేడి బోయిన ఝాన్సీ లక్ష్మి కు రాష్ట్రస్థాయిలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం ఆదియోగి పరమేశ్వర ఫౌండేషన్ వారు హైదరాబాద్ లో నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో కొణిజర్ల మండలం అన్నవరం విద్యార్డులు త్రిశాంత్, బిందు, హర్షానందన్, హర్షిత్‌లు పాల్గొని యోగ ఆసనాలు, ముద్రలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.. ఫౌండేషన్ నిర్వాహకుల చేత పతకాలు, సర్టిఫికెట్లు అందుకొన్నారు. వీరికి శిక్షణ ఇచ్చిన శిక్షకురాలు లేడిబోయిన ఝాన్సీ లక్ష్మితో పాటు విద్యార్డులను గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** నెల్లికుదురు మండలంలో గల తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చేపట్టిన ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమంలో భాగంగా నెల్లికుదురు ఆర్.ఐ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. పెండింగ్ లో ఉన్నటువంటి డి.ఏలు పి.ఆర్సి, అన్ని రకాల పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు ఈ సందర్భంగా వినతి పత్రంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల అధ్యక్షులు కొండ సుధాకర్, చెన్నోజు కళ్యాణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# నిరుపేదల నివేషణ స్థలం కబ్జా...



**జమ్మికుంట అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలం ధర్మారం శివారులోని కోరపల్లి రోడ్ జమ్మికుంట పోలీస్ క్వార్టర్స్ ముందున్న సర్వేనెంబర్ 467/14 లో 19 89లో నాటి ప్రభుత్వం నిరుపేదల కింద సుమారు 15 మంది లబ్ధిదారులకు కేటాయించడం జరిగింది. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన కీ.శే. రావుల సుశీల లకు ఫ్లాట్ నెంబర్ 15 లో 33 ఐ 40 విస్తీర్ణం గల స్థలాన్ని కెటాయించడం జరిగింది. ప్రభుత్వం జారీ చేసిన నివేశన స్థల పట్టా ఆధారంగా 1990 లో నాటి కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారికంగా అనుమతి తీసుకొని 60 రూపాయల చలానా కూడా తీసుకొని తాత్కాలిక ఇంటిని నిర్మించుకొని నివాసం ఉంటున్న తరుణంలో తాత్కాలికంగా వేసుకున్న గుడిసె శిథిలావస్థకు చేరుకొని కూలిపోగా తమ కేటాయించిన స్థలం పై సమీపంలో ఉంటున్నటువంటి గొట్టే హర్షవర్ధన్ కన్నేసి అక్రమంగా రేకుల షెడ్డు ను నిర్మించుకున్నాడని, విషయం తెలుసుకున్న కీర్తి శేషులు రావుల సుశీల కుమారుడు యగు రావుల ఠాకూర్ శ్రీధర్ సింగ్ తన కుమారుడు భార్య వెళ్లి అడ్డుకొనగా ఎస్సీ కులానికి చెందిన గొట్టే హర్షవర్ధన్ కులం పేరుతో దూషించారని తన అక్రమంగా నిర్మించిన షెడ్డును కూల్చారని పట్టాదారు రావుల సుశీల కుటుంబంపై జమ్మికుంట పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదు చేయగా,అప్పుడున్న పోలీస్ అధికారులు విచారణ జరిపి తప్పుడు కేసు కింద అట్టి కేసును కొట్టి వేయడం జరిగిందని తెలిపారు.నాటి నుండి తమ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకున్న గొట్టే హర్షవర్ధన్ జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఎలాంటి పత్రాలు సమర్పించకుండా సర్వే నెంబర్ వేయకుండా ఇంటి నెంబర్ తీసుకొని తప్పుడు పత్రాల ఆధారంగా బిజిగిరి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సర్దన రవీందర్ తల్లి యగు సర్దన ఎల్లమ్మ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితులు ఆరోపించారు. నాటి నుండి నేటి వరకు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, జమ్మికుంట పోలీస్ స్టేషన్, చుట్టూ తిరుగు తున్నప్పటికీ తమకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సుమారు 15 మంది నిరుపేదలకు 1989 సం.లో నివేశన స్థలాలు జారీ చేయగా అట్టి భూమిని అక్రమార్కులు అధికారుల రాజకీయ అండ దండలతో కబ్జాలు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దీనిపై ఉన్నత అధికారులు దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# మంత్రి పొంగులేటికి చింతనిప్పు కృష్ణ చైతన్య జన్మదిన శుభాకాంక్షలు

## - అన్న క్యాంటీన్ ద్వారా 500మందికి అన్నదానం



**ఉమ్మడి ఖమ్మం జిల్లా. బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వాటర్స్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతనిప్పు కృష్ణ చైతన్య పుష్పగుచ్చం అందించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కృష్ణ చైతన్య ఖమ్మం నగరంలోని కాల్వొడ్డులో అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 500మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, బొజెడ్ల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## - ఎన్.పి.డి.సి.ఎల్ మంథని డి ఈ ప్రభాకర్



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని మంథని ఎన్ పి డి సి ఎల్ డి ఈ గ ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా కమాన్ పూర్ సబ్ స్టేషన్కు డి ఈ ప్రభాకర్ వచ్చారు. మొదట ఆయన సబ్ స్టేషన్ లోని పెద్ద ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించారు. ట్రాన్స్ఫార్మర్లలోని లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా విద్యుత్ బకాయిలు పేరుకపోకుండా చూసే బాధ్యత ఉందని అన్నారు. అలాగే విద్యుత్ వినియోగదారులకు డిజిటల్ పేమెంట్ లపై పూర్తిస్థాయిల అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ఏదైనా లూప్ లైన్లు ఉన్నచో వెంటనే సరి చేయాలని కోరారు. బకాయిలు ఉన్న వినియోగదారుల వద్దకు వెళ్లి వసూలు చేయాలని అన్నారు. వ్యవసాయానికి సమయానుకూలంగా విద్యుత్ సరఫరా చేయాలని నాణ్యమైన విద్యుత్ అందించాలని అన్నారు. ఆయన వెంట ఏడిఈ కనుకయ్య, రామగుండం ఏ డి ఈ రమేష్, సబ్ స్టేషన్ ఏ ఈ అశోక్, సబ్ ఇంజనీర్ శ్రావణ్, లైన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రావు, లైన్మెన్ లు ఓదెలు, నాగరాజు, సిబ్బంది శ్రీనివాస్, చంద్రమౌళి, కుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గుల్ల కోటలో ఉచిత కంటి వైద్య శిబిరాన్నినిర్వహించారు.ఇందులోపలువురిని కంటిపరీక్షలు నిర్వహించారు. కంటి సమస్య ఉన్న వారిని 24మందిని గుర్తించి వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం ప్రత్యేక బస్సులు తీసుకువెళ్లారు. అలాగే లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడతామని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సాన మారుతి, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బానసంచ అమ్మే వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలి

## - ఫైర్ ఆఫీసర్ బి.గోపాల్ రెడ్డి



**జమ్మికుంట అక్టోబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచ అమ్మకాలు జోరుగా సాగడం ఆనవాయితీ. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న బాణాసంచ దుకాణాల యజమానులకు అగ్నిమాపక శాఖ అధికారి గోపాల్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు 16 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి అనుమతి ఇవ్వడం జరిగిందని, అనుమతులు లేకుండా ఎవరైనా బాణసంచా (పటాసులు) విక్రయిస్తే వాటిని జప్తు చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే డిగ్రీ కళాశాల కళాశాల మైదానంలో దుకాణాలు కేటాయించబడిన వారు తమ తమ దుకాణాల వద్ద కచ్చితంగా నీటి డ్రంబులు , కొద్దిపాటి ఇసుక ఉండే విధంగా చూసుకోవాలని, ప్రతి రెండు షాపుల మధ్యల 10 ఫీట్ల దూరం ఉండాలని సూచించారు. బాణసంచావిక్రయానికి షాపులు కేటాయించబడిన యజమానులు నిబంధనలు పాటించకుంటే వారి కేటాయించిన అనుమతిని రద్దుచేసి, సామాగ్రిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. రెవిన్యూ 8 ఇతర సమస్యలపై 8 మొత్తం 16 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- వడ్ల కటింగ్ లేకుండా కొనుగోళ్ళు.. - రైతులకు మిల్లర్లతో సంబంధం లేదు... - ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తాం.. - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**







**సుల్తానాబాద్, అక్టోబర్ 28( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి, కోమండ్లపల్లి, నీరుకుళ్ళు, గట్టేపల్లి, కదంబాపూర్ గామాల్లో, పట్టణంలోని శాస్త్రి నగర్, పూసాలలో ఐకెపి, సింగిల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, వ్యవసాయ అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సన్నవడ్లను పండించాలని చెప్పి రైతులకు బోనస్ ఇవ్వడం ఏమో గాని కనీసం వాటిని కొనుగోలు కూడా చేయలేదని అన్నారు. దీంతో అప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నారని చెప్పారు. రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. రుణమాఫీ చేయడంతో పాటు రైతులకు పంటల పెట్టుబడి తిరిగి రుణాలు ఇస్తున్నట్టు వివరించారు. సాంకేతిక కారణాల వల్ల అక్కడక్కడ రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే మాఫీ చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రుణమాఫీ వడ్డీలకు సైతం సరిపోలేదని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు నిరందీగా ఉండొచ్చని శ్రీ విజయరమణ రావు అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన ధాన్యానికి రైతులు వెంటనే రసీదులు తీసుకుని ఇళ్ళకు వెళ్ళొచ్చని, వడ్ల కటింగ్, రైస్ మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి కటింగ్ ల పేరిట గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు నిలువు దోపిడీ చేశారని, రైతులకు జరిగిన అన్యాయం తనను ఎంతగానో కలిసి వేసిందని , రైతులను ఆదుకోవడమే తన జీవిత లక్ష్యమని విజయరమణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మినుపాల స్వరూప ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు వాగోళం అబ్బయ్య గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, కలేపల్లి జానీ, కాల్వలా శ్రీనివాస్, ఉస్తేం గణేష్, సతీష్ రావు, ఆనంద్ రావు, సతీష్ , రమేష్, చంద్రయ్య, సతీష్, రవి, సిద్ధ తిరుపతి,అజయ్, కనకయ్య, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంఐఎం పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ఇమ్రాన్ అలీ ఎన్నిక

**- ఎన్నికల పరిశీలకులుగా హాజరైన సమద్ బిన్ అబ్దాత్, గులాం అహ్మద్ హుస్సేన్**
**- ప్రజాసేవ చేసేవారికి ఎంఐఎంలో తగిన గుర్తింపు ఉంటుంది**
**- ఎంఐఎం రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎంఐఎం పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా ఇమ్రాన్ అలీ, ప్రధాన కార్యదర్శిగా అడ్వకేట్ ఇమ్రాన్ ఎన్నికయ్యారు. పట్టణ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో మొదటగా పెద్దపల్లి పట్టణానికి సంబంధించి 4వార్డుల్లో, వార్డు కమిటీ అధ్యక్షులను, కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వార్డు అధ్యక్షుల ఏకాభిప్రాయంతో పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ ఇమ్రాన్ అలీ, ప్రధాన కార్యదర్శిగా అడ్వకేట్ ఇమ్రాన్ లు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు ఎంఐఎం పార్టీ రాష్ట్ర సభ్యత నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఎంఐఎం ఇన్చార్జ్ సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ లు ప్రకటించారు. ఈసందర్భంగా ఎన్నికల పరిశీలకులు సమద్ బిన్ అబ్దాత్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం పెద్దపల్లి ఎంఐఎం పట్టణ కమిటీ ని రద్దు చేయడం జరిగిందని రద్దు చేశాక, ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం తో పాటు, పట్టణానికి సంబంధించి 4వార్డుల్లో సభ్యత్వ నమోదు పూర్తి చేసి అట్టి సభ్యత నమోదుకు సంబంధించిన ప్రతి అంశాన్ని తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. అనంతరం తమ అధినేత ఆదేశాల మేరకు సోమవారం వార్డు కమిటీ అధ్యక్షులు ఎన్నికతో పాటు పట్టణ కమిటీనీ ఎన్నికను యావత్తు కార్యకర్తల సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు. ఎన్నికైనటువంటి నూతన కమిటీకి శు భాకాంక్షలు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్లో అత్యధికంగా కౌన్సిలర్ సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతం కోసం నూతన కమిటీ అందర్నీ కలుపుకొని పనిచేయాలని, పార్టీని సంస్థగతంగా ప్రజల్లో నిర్మాణం చేయాలని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అలుపెరుగకుండా కృషి చేయాలని సూచించారు. ఎంఐఎం పార్టీ యొక్క గుర్తింపు ప్రజాసేవతోనే వస్తుందన్నారు. ప్రజా సేవ కోసం పరితపించే నాయకులకు ఎంఐఎం పార్టీ తప్పకుండా తగిన గుర్తింపు ఇస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో...ఎంఐఎం నూతన కమిటీ సభ్యులు ఉమేర్ శోభి బేగ్, ఫుర్ ఖాన్, కలీమ్, మొయిజ్ తీపి పాటు నాయకులు సోహైల్, సమీర్, ఆమెర్, అసిఫ్, అదిల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్థిదారులు రైతులను మోసం చేస్తే సహించేది లేదు..

**- వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం**



**జమ్మికుంట అక్టోబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు వచ్చిన పత్తి రైతులకు సహకరించి మంచి మద్దతు ధర చెల్లించాలని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం అన్నారు. సోమవారం నూతన పత్తి మార్కెట్ కార్యాలయంలో ఖరీదుదారులు, కార్యదర్శి మల్లేశం నిర్వహించారు ఈ సందర్భంగా కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ ఖరీదారులు మార్కెట్ కు సకాలంలో విచ్చేసి రైతులు తీసుకువచ్చిన పత్తి కొనుగోలు చేయాలని రైతులకు మంచి మద్దతు ధర ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు కొందరు వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, పత్తి మార్కెట్లో కొనుగోలు చేయకుండా నేరుగా మిల్లుల వద్ద కొనుగోలు చేస్తున్నారని అలా చేయడంవల్ల మాకు ఏమి నష్టం లేదని మార్కెట్ పై ఆధారపడిన అర్థిదారులు కూలీలు నష్టపోతారని ఆయన అన్నారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుంటే సహించేది లేదని రైతు ఆనందంగా ఉంటేనే వ్యాపారులు కూడా ఆనందంగా ఉంటారని ఆ విషయాన్ని మర్చిపోవద్దు అన్నారు ఏదైనా తేడా వస్తే లైసెన్సులు రద్దు చేయడానికి వెనుకడుగు వేయమని ఆయన హెచ్చరించారు మీకేమైనా సమస్య ఉంటే తన వద్దకు రావాలని రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అర్థిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# గడల సత్యనారాయణ జ్ఞాపకార్థం ..

**- యాస కృష్ణకుమారి దాతృత్వం..**
**- 9వేల తో పాఠశాలకు మౌలిక సౌకర్యాలు ఏర్పాటు..**

**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరా సిపిఎస్ గుట్ట బడి పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్న యాస కృష్ణకుమారి తన భర్త ఉపాధ్యాయులు గా పనిచేసిన గడల సత్యనారాయణ జ్ఞాపకార్థం పాఠశాలలో మౌలిక సౌకర్యాల కల్పనకై తమ దాతృత్వాన్ని అందించారు. సోమవారం 9వేల రూపాయలు విలువచేసే ఫ్యాన్లు, సిబ్బందికి లంచ్ బాక్సులు వితరణగా అందించారు. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు, మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే వసతులతో పాటుగా.. పాఠశాల సిబ్బంది కూడా వారి వారి ఆర్థిక పరిస్థితి అనుగుణంగా పాఠశాలకు సహాయ సహకారాలు అందించటం అభినందనీయమని, స్థానిక సిపిఎస్ ప్రాథమిక పాఠశాల యందు పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ యాస కృష్ణకుమారి భర్త గడల సత్యనారాయణ గుర్తింపుగా పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు కృష్ణకుమారి స్పందించడం, దాతృత్వాన్ని అందించడం వెలకట్టలేమన్నారు. విద్యార్థుల యొక్క అవసరాన్ని తీర్చడంలో ప్రతి సంవత్సరం పాఠశాలలకు పలు రకాలుగా సహాయ సహకారాలు అందించడం మంచి పరిణామమని ఆయన అన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకుఅల్పాహారంఅందించినారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జి మాధవరావు ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు..



# ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డా. గురువారెడ్డి



**ఎండపల్లి, అక్టోబర్ 28(ది క్రైమ్ న్యూస్):** ఇండియన్ మెడికల్ అసోసియేషన్( ఐఎంఏ ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన డా. డి. గురువారెడ్డి ( సూర్య నర్సింగ్ హోమ్, జగిత్యాల) నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్ కోఠిలోని ఐఎంఏ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐఎంఏ సభ్యులందరూ డా. డి. గురువారెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని, రాష్ట్ర అధ్యక్షుడు పి. కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు డా.కె. రవీందర్ రెడ్డి, డా.కాళీ ప్రసాద్ రావు, డా. కారు రవీందర్ రెడ్డి, డా. రామ్ కిరణ్, డా. ఎంఎల్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా డా. గురువారెడ్డి నియామకంపై జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రముఖ వైద్యులు, కొండాపూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రామగిరి ఖిల్లాకు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఐదు కోట్ల నిధులు మంజూరు

**- నిధుల కేటాయింపు పట్ల మంత్రికి ధన్యవాదాలు తెలిపిన బేగంపేట గ్రామస్తులు**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలంలోని బేగంపేట శివాల్లో గల రామగిరి ఖిల కు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఐదు కోట్ల నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు బేగంపేట వాసులు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం రామగిరి కాలనీలో ఈకో పార్క్ శంకుస్థాపనకు మంత్రి శ్రీధర్ బాబు లాగా ఆయనను మర్యాదపూర్వకంగా బేగంపేట కాంగ్రెస్ నాయకులు పన్నూరు చౌరస్తా వద్ద కలిసి రామగిరి కిలా సీతారామస్వామి చిత్రపటాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రామగిరి కిలాను పూర్తిస్థాయిలో పర్యాటక కేంద్రంగా మార్చాలని మంత్రిని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సందెల కుమార్, శ్రీరాముల కుమార్, మాదాసి శ్రీనివాస్, కొత్తూరు మోహన్, నాంపల్లి కుమార్, మాదాసి శ్రావణ్ తో పాటు డెకరేషన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ఎండపల్లి అక్టోబర్ 28(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ను సోమవారం రోజున ఎండపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించి ధాన్యం తూకం లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని అదే సమయంలో రైతులకు కావల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులు కూడా కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గూడ రాంరెడ్డి,డైరెక్టర్లు, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఏ ఈ ఓ అలేఖ్య, మద్దుల గోపాల్ రెడ్డి, రామ్మోహన్ రావు, మొహమ్మద్ అభి, పుదారి రమేష్, గాజుల విజయ్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ రావు, మంతెన లక్ష్మణ్, తోడేటి బాలింగ్ గౌడ్, రమన రెడ్డి, మంతెన నర్సయ్య, దేవి రవీందర్, అనిల్, పెసరు సత్తయ్య, కాల్వ మల్లయ్య, తిరుపతి, ప్రశాంత్, నరేష్ రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓసీపీ.1లో ప్రమాదం, కార్మికునికి గాయాలు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ. 1 ప్రాజెక్టులో సోమవారం జరిగిన ప్రమాదంలో సుగుణాకర్ అనే కార్మికుడు గాయపడ్డాడు. మొదటి బదీలో ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం సుగుణాకర్ ఉదయం ఇనుప పైపులు బిగించేందుకు అవసరమైన పైపులను ఎస్కార్ట్ (క్రేన్) తో రూఫ్ (ఇనుప తాడు) తో పని స్థలానికి తరలిస్తున్న క్రమంలో ఉరీగి వాటివెంట నడిచి వెళుతున్న సుగుణాకర్ ఎడమవైపు కాలికి తగిలి గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన ఆయనను వెంటనే తోటి కార్మికులు, అధికారులు గోదావరిఖని లోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యాధికారులు ఆయనను హైదారాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. పైపులను వ్యానులో లోడ్ చేసి వేరేచోటికి తరలించాల్సి ఉండగా, అలా తరలించకుండా ఎస్కార్ట్ కు రూఫ్ కు తగిలించి తరలించడం కారణంగానే ప్రమాదం జరిగిందని కార్మికులు అంటున్నారు.

# అరుంధతి ఫంక్షన్ హాల్ దళితులకు అప్పజెప్పాలి

## - మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

## - ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే ఘాటు వాఖ్యలు



తిమ్మాపూర్, అక్టోబర్ 28 (క్రైమ్ న్యూస్ ): మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కమిషన్ల నారాయణ అంటూ ఘాటు వాఖ్యలు చేశారు..తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రవేట్ అతిథి గృహంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మీడియా సమావేశంలో మాట్లాడారు.. బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థా పకులు మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ రామారావు కుటుంబంపై కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇటీవల కేటీఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంట్లో విందు పార్టీకి హాజరైన క్రమాన్ని వక్రీకరించి, దుష్ప్రచారం చేస్తూ..విందు పార్టీని రేవ్ పార్టీగా చిత్రీకరించి కేటీఆర్ కుటుంబంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేటీఆర్ వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చి అప్రతిష్టపాలు చేసే విధంగా దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తప్పుపడుతూ, తీవ్రంగా ఖండిస్తూ దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. మానకొం దూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, వారి అనుచరులు అవినీతి, అక్రమ కార్యకలాపాలు, ఆగడాలు, ఎక్కువ అయ్యాయా అని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, అనుచరులు, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి అరాచకాలను నిలదీసి ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులు, మీడియా సంస్థల పైన అక్రమ కేసులు, బెదిరింపులు, భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, వారి అవినీతి అక్రమ వసూలు, దందాలు, కమిషన్లు పై నిజాన్ని నిర్భయంగా చెప్పిన మైత్రి టీవీ ఛానల్ (ఎలక్ట్రానిక్ మీడియా) చానల్ అధినేత కొత్త జైపాల్ రెడ్డి పైన కక్షపూరితంగా వ్యవహరిస్తూ బెదిరింపులు, అక్రమ కేసులు పెడుతూ, దళిత ఎమ్మెల్యేను అని చెప్పుకుంటూ ఎస్సీ,ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయడం ఎంత వరకు సబబు అని, ఇది వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే డా. కవ్వంపల్లిని సూటిగా అడుగు తున్న..మైత్రి ఛానల్ లో ప్రసారమైన కథనాలన్నీ నిజం కాదా నిలదీశారు. ఎన్నికల ముందు మైత్రి ఛానల్ అధినేత కొత్త జైపాల్ రెడ్డి ని కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను గెలిపించాలని, మీ సహాయ, సహకారం కావాలని ప్రాధేయపడింది నిజం కాదా... దీనికి జవాబు చెప్పాలని అన్నారు. ఎన్నికల ముందు మైత్రి ఛానల్ ను ప్రాధేయపడిన తీరు, ఎమ్మెల్యేగా అయిన తర్వాత అదే టీవీ చానల్ ను విమర్శించి, బెదిరించి, కేసులు పెట్టి, ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయడం ఎమ్మెల్యే అవివేకం, దుర్మార్గపు చర్యకు నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేగా గడచిన పది నెలల కాలంలో నియోజకవర్గంలో ఏ ఒక్క సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టలేదని అన్నారు. ఈ సీజన్ లో వడ్లు కొనుగోలు కేంద్రా లలో వడ్లు కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదని, మధ్య దళారులకు వడ్లు అమ్ముకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేకు అక్రమ వసూళ్లు, దందాలపై ఉన్న శ్రద్ధ ఆసక్తి నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి పై లేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాస్త కమిషన్ల నారాయణ అయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు... ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో దళిత కమ్యూనిటీకి ఉపయోగపడే విధంగా నిర్మించిన అరుంధతి కళ్యాణ మండపం నిర్వహణ బాధ్యతలను తన ఆధీనంలో పెట్టుకొని, ఎమ్మెల్యే అనుచరుల అసంఘూకిక కార్యక లాపాలకు అడ్డగా మార్చారని ఆరోపించారు. వెంటనే దళితుల కోసం నిర్మించిన అరుంధతి ఫంక్షన్ హాల్ నిర్వహణ బాధ్యతలను దళిత సంఘాలు, దళితుల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి వారికి బాధ్య తలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల రమేష్, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, బోయిని కొమురయ్య, మాతాంగి లక్ష్మణ్, పాశం అశోక్ రెడ్డి, మహిపాల్, పొన్నం అనిల్ గౌడ్, బొర్ర రవీందర్, వంతడుపుల సంపత్, కనకం కొమురయ్య, లింగాల లక్ష్మణ్, ఖమ్మం కృష్ణ, వడ్లూరి శంకర్, బోయిన తిరుపతి, నగునూరు వంశీ, ఎలకపల్లి లక్ష్మణ్ నందకిషోర్, గాజసాగర్, అసెంబ్లీ అశోక్, వాసంపల్లి అశోక్ లతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి వ్యతిరేక ప్రచారానికి సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ మద్దతు

## - ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా, ఎలాంటి స్వార్థం లేకుండా పని చేసినప్పుడే అవినీతిని అరికట్టగలం

## - రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

## - రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు







**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థ అన్ని ఏరియాల వ్యాప్తంగా ఈనెల 28 నుండి నవంబర్ 3 వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సోమవారం నాడు జి.యం. కార్యాలయంలో రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఉద్యోగులకు అవగాహన కల్పించడం కోసం విడుదల చేసిన గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి వ్యతిరేక ప్రచారానికి సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ మద్దతు తెలుపుతుందని, ప్రతి ఉద్యోగి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ సంస్థకు నష్టం వాటిల్లే ఘటనలు అరికట్టడంలో తమవంతు కృషి చేయాలని, రానున్న రోజుల్లో సింగరేణి సంస్థను అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా ఉద్యోగులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణిలో అవినీతిని పారద్రోలడంతో పాటు ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించడం, అక్రమాలకు తావు లేకుండా చూసేందుకు విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా, ఎలాంటి స్వార్థం లేకుండా పని చేసినప్పుడే అవినీతిని అరికట్టగలమని అన్నారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరై పని గంటలను సంపూర్తిగా సంస్థ కోసమే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. వెంకటరమణ, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, అధికారులు కె.చంద్రశేఖర్, రాజేంద్ర కుమార్, రాజారెడ్డి, జనార్దన రెడ్డి, పి.డి.సుధాకర్, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, కె.ఐలయ్య, ఆర్.రాజేశ్వరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మారేడుపల్లి పశు వైద్య అధికారిగా డా.బూర మనోజ్ కుమార్ బాధ్యతలు స్వీకారణ



**ఎండపల్లి, అక్టోబర్28(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రం పశు వైద్య అధికారిగా డా. బూర మనోజ్ కుమార్ బాధ్యతలు స్వీకరించినట్లు వెటర్నరీ అసిస్టెంట్ శాఖాపురం రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్ కుమార్ గారు మాట్లాడుతూ...ప్రస్తుతం జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మండలంలోని రైతులు అందరూ సద్వినియోగం చేసుకొని తమ పశు వులన్నింటికీ తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడుపల్లి మాజీ సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ బీసీ సంఘం మండల అధ్యక్షుడు బాలసాని మల్లేశం, బాలసాని అనిల్, మారేడుపల్లి అధ్యక్షుడు అల్లంల పవయ్య, అల్లంల ప్రశాంత్, ఉండేడ యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల లచ్చయ్య, ముంజంపల్లి యాదవ సంఘం కాసర్ల పర్వతాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రసాద నెయ్యి స్వచ్ఛమే

**భద్రాచలం,అక్టోబర్28, (ది క్రైమ్ న్యూస్):** భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి నివేదనకు, ప్రసాదాల కోసం వాడే ముడిసరకులు నాణ్యమైనవేనని హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీ నిర్ధరించింది. తిరుమలలో లడ్డూ తయారీకి కల్తీ నెయ్యిని వినియోగించారంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో భద్రాచలం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్ రమాదేవి అప్రమత్తమయ్యారు. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ఉపయోగించే ముడిసరకుల నమూనాలను హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు.. ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి, పప్పు దినుసులు, బియ్యం అన్నీ నాణ్యమైనవేనని నిర్ధరించారు. ఈ మేరకు దేవస్థానానికి నివేదిక అందినట్లు ఈవో రమాదేవి తెలిపారు.

# డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ వారి ఆర్థిక సహకారంతో కేవీకే

## - నవక్రాంతి ఉత్పత్తి దారుల సంస్థ





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల్ వంగపల్లి మరియు పంగిడిపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ వారి ఆర్థిక సహకారంతో కేవీకే - నవక్రాంతి ఉత్పత్తి దారుల సంస్థ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వయించడం జరిగింది బిసిఐ ప్రాజెక్ట్ సిబ్బంది ఈరబోయిన సతీష్, కంచం అనిల్ మాట్లాడుతూ అత్యంత విషపూరితమైన పురుగు మందులు ( హెచ్ హెచ్ పి ) మనుషుల ఆరోగ్యానికి, పర్యావరణానికి అత్యధిక హాని కలిగిస్తాయని మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో కాన్సర్, జన్యులపైన, హార్మోన్స్ పైన ప్రభావం చూపిస్తాయి, భావి తరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయి. రైతులు అర్థం చేసుకొని వాటిని పూర్తిగా మానివేయాలని చెప్పడం జరిగినది, పర్యావరణం పై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు, జలచరాలు, మరియు జంతువులకు ముప్పు వాటిల్లుతుంది అని రైతులకు తెలపడం జరిగింది అనంతరం గ్రామ రైతులతో కలిసి ర్యాలీ చేస్తూ నినాదాలు "రైతు అన్న మేలుకో- ఆరోగ్యాన్ని కాపాడుకో" వాడుదాం వాడుదాం -సేంద్రీయ ఎరువులను వాడాలి అంటూ నినాదాలు పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మల్లేష్ బీసీఐ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, ఈరాబోయినా సతీష్, రఘు, రాకేష్ వెంకటేష్ రమేష్ , మరియు గ్రామ పంగిడిపల్లి, వంగపల్లి రైతులు పాల్గొన్నారు

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించిన...ఎమ్మెల్యే





**సుల్తానాబాద్, అక్టోబర్ 28( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లోని పుసాల గ్రామములో ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు తో కలిసి ప్రారంభించిన సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు .. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని, మున్సిపల్ చైర్ పర్సన్ ని శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఐకెపి వరిధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సన్న ధాన్యాలకు ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారం బోనస్ రూ.500/- ఇస్తోందన్నారు. నాణ్యత ప్రకారము ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ సిరిగిరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ప్రకాష్ రావు, సుల్తానాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహేందర్, లంబు రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి ఈరోజు మంథని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ సిబ్బంది ధర్నా నిర్వహించి ఎంపిఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగామ నర్సింగ్ మద్దతు తెలియజేశారు. అనంతరం జనగామ నర్సింగ్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి రెండవ పిఆర్సి వర్తింపజేసి వేతనాలు పెంచాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి బకాయి వేతనాలు చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ప్రకటించారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పది మాసాలు గడుస్తున్న ఒక సమస్య కూడా పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామపంచాయతీ సిబ్బంది తరఫున పెద్ద ఎత్తున పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు కాజీపేట అశోక్, గుజ్జుల వెంకటేష్, మిట్ట శ్రీనివాస్, పసుల సంతోష్, గద్దల నవీన్, వేల్పుల లింగయ్య, పిడుగురాళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

## - టిఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి వాజిద్



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని టిఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి వాజిద్ ఒక ప్రకటనలో కోరారు. ముత్తారం కస్తూరిబా గాంధీ పాఠశాల జరిగిన సంఘటనపై పెద్దపల్లి పార్లమెంట్ ఎండి వాజిద్ మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఒకేసారి 53 మంది విద్యార్థులకు అస్వస్థతకు ఒకటేసారి గురయ్యారు ఒక డంపింగ్ యాడ్ కారణం కాకపోవచ్చు అని ఫుడ్ ఫైజన్ కారణం కావచ్చు అని కొందరు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించి వారికి కార్పొరేట్ వైద్యం అందించాల్సిందిగా టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుంది బాలికల హాస్టల్ ముందట ఇలాంటి చెత్త చెదారం, డంపింగ్ యాడ్ ప్రతిరోజు ఆ గాలి పీచుకున్న వలన విద్యార్థుల ఆనారోగ్య పరిస్థితి కారణం. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాతనే సంఘటన జరిగింది కాబట్టి ఆ కోణంలో సుధ పూర్తి స్థాయి విచారణ జరిపించాల్సిందిగా టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుంది విద్యాధికారులు గ్రామపంచాయతీ అధికారులు.నిర్లక్ష్యం అని పేర్కొన్నారు. కారకులైన వారిని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఛాంబర్ అఫ్ కామర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



**తొర్రూరు,అక్టోబర్ 28, (ది క్రైమ్ న్యూస్):** ఛాంబర్ అఫ్ కామర్స్ తొర్రూర్ ఎన్నికలు సోమవారం కార్యాలయం లో ఉత్కంట గా ముగిసాయి. మొత్తం 395 వ్యాపార ఓటర్ల కు గాను 372 పోలయ్యాయాని ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ తెలిపారు.ఈ ఎన్నికలు ఉదయం 7గం. లకు ప్రారంభం అయి 1గం. ముగిసాయి. మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు ను కమిటీ బాధ్యులు చేపట్టారు. అధ్యక్ష పదవికి బిజ్జాల అశోక్, మచ్చ సురేష్,ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హిరాధర్, చకిలేలాశోభన్ కోశాధికారి వల్లపు మధు, చిదిరాల శ్రీనివాస్ లు బరిలో నిలిచారు.ఛాంబర్ అఫ్ కామర్స్ తొర్రూర్ ఎన్నికలు సోమవారం కార్యాలయం లో ఉత్కంట గా ముగిసాయి. మొత్తం 395 వ్యాపార ఓటర్ల కు గాను 372 పోలయ్యాయాని ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ తెలిపారు.ఈ ఎన్నికలు ఉదయం 7గం. లకు ప్రారంభం అయి 1గం. ముగిసాయి. మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు ను కమిటీ బాధ్యులు చేపట్టారు. అధ్యక్ష పదవికి బిజ్జాల అశోక్, మచ్చ సురేష్,ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హిరాధర్, చకిలేలాశోభన్ కోశాధికారి వల్లపు మధు, చిదిరాల శ్రీనివాస్ లు బరిలో నిలిచారు.అధ్యక్షులు మచ్చ. 275 బి అశోక్ 94 ఓట్లు వచ్చాయి, ప్రధాన కార్యదర్శి లుగా తల్లాడ హీరాధర్ కు 225 చకిలేలా శోభన్ కు 146,కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివాస్ కు 228,వల్లపు మధు కు 142 ఓట్లు వచ్చాయని చెప్పారు. 2024-26 సం కు నూతన పాలకవర్గం అధ్యక్షులు మచ్చ.ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధర్,,కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్,సభ్యులు తెలిపారు.ఈఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ కమిటీ సభ్యులు రావు,గోపారపు .నాగేశ్వర్ రావు, రేవూరి నర్సయ్య,,తోట శ్రీనివాస్, సంకటాల సోమేశ్వర్, మన్నూర్ ఉమా వజనేపల్లి అనిల్ కుమార్ లు తెలిపారు.

# సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు, ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## - భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి
## - ఎకో పార్క్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు








**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థ, రామగుండం-త్రీ ఏరియా ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయ సమీపంలో 9 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 3 కోట్ల 56 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎకో పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు, ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా భాగస్వాములను చేశామని, గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కళాశాలలో 7 శాతం సీట్లు ఉద్యోగుల పిల్లలకు వచ్చేవిధంగా ఏర్పాటు చేస్తామని, ముమ్ముందు సింగరేణిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎకో పార్కునందు సుందరీకరణ కోసం వివిధ రకాల మొక్కలు నాటడమే కాకుండా బట్టర్ ఫ్లై గార్డెన్, లైటింగ్, వాటర్ ఫౌంటేన్లు, పక్షుల సందర్శన కేంద్రం మొదలగు వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ఎకో పార్క్ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఎకో పార్కు నిర్మాణ పనులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారి దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం జి.యం. కార్యాలయంనందు మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రం) భవనాన్ని ప్రారంభించి, మహిళా ఉద్యోగులతో మాట్లాడి ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ, రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ వై.విజయశేఖరబాబు, ఫైనాన్స్ విభాగాధిపతి శ్రీనివాసులు, సివిల్ విభాగాధిపతి రాజేంద్ర కుమార్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఫారెస్ట్రీ అధికారి కళ్యాణ్, అధికారులు చంద్రశేఖర్, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, ఐలయ్య, రాజేశ్వరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ధర్మారం మున్నూరు కాపు సంఘం రాష్ట్రానికి ఆదర్శం

## - ధర్మారం అధ్యక్షుడిగా తన్నీరు రాజేందర్, కార్యవర్గం ప్రమాణ స్వీకారం..



**ధర్మారం, అక్టోబర్ 28 (ది క్రైమ్ న్యూస్ ):** ధర్మారం మండలం మున్నూరు కాపు సంఘం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని, మారుమూల ప్రాంతంలో ప్రతి ఒక్క కుల బంధువుకు ఇన్సూరెన్స్ బాండ్ పేపర్లు అందించడం గొప్ప ఘనతని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అన్నారు. ధర్మారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తన్నీరు రాజేందర్ తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి సోమవారం నాడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధర్మారం మండలంలోని అన్ని గ్రామాల నుండి తరలివచ్చిన మున్నూరు కాపు కుల బాంధవులు స్థానిక పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవన్న పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ధర్మారం మండలంలోని సభ్యత్వం స్వీకరించిన ప్రతి ఒక్కరికి రెండున్నర లక్షల రూపాయల విలువ చేసే ఇన్సూరెన్స్ బాండ్లు వ్యక్తిగతంగా అందించడం గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తామని దేవన్న చెప్పారు. ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ ద్వారా గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఓటు వేసి తన్నీరు రాజేందర్ నేతృతంలో కొత్త కమిటీని ఎన్నుకోవడం ఆదర్శమని ధర్మారం మున్నూరు కాపు సంఘం రాష్ట్రానికి రోల్ మోడల్ గా మారిందని సంతోషం వ్యక్తం చేశారు. మున్నూరు కాపు కుల బంధువులందరూ ఐక్యతగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ కు పూర్తిస్థాయి కమిటీని ప్రకటించడంతోపాటు నిధులు విడుదల చేయాలని దేవన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపు కుల బాంధవుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి తామెంటో చూపిస్తామని దేవన్న అన్నారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులు అన్ని రంగాల్లో సంఘటితంగా ముందుకెళ్లాలని, కలిసికట్టుగా సాధిస్తే అన్ని సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, వ్యాపార వాణిజ్య రంగాల్లో మున్నూరు కాపులను సహచర మున్నూరు కాపులు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు మల్కా రామస్వామి మాట్లాడుతూ తాను గత నెల 15న ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రజాస్వామ్య పద్ధతిలో సభ్యత్వం స్వీకరించి ఓటింగ్ ద్వారా గెలుపొందిన తన్నీరు రాజేందర్ నేతృత్వంలోని సంఘానికి జిల్లా, రాష్ట్ర స్థాయి గుర్తింపు మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అతిథుల సమక్షంలో ఇన్సూరెన్స్ బాండ్లను అందించారు. అనంతరం నూతన కమిటీతో పాటు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జె వి ఆర్, బాదినేని రాజేందర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులు బండి సంజీవ్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని కుమార్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు రామస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కొత్త మోహన్, కోశాధికారి అడువాల రవి, గౌరవ అధ్యక్షులు మిట్ట తిరుపతి, కుంటూరు ప్రతాప్ సలహాదారులు రాచూరు శ్రీధర్, ఆవుల శ్రీనివాస్ తో పాటు మండల కార్యవర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు మున్నూరు కాపు కుల బాంధవులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఇంటిపై పోలీసులు దౌర్జన్యమా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మాట్ల దినేష్



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటిపై పోలీసులు దాడి చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు హుజురాబాద్ నియోజకవర్గ తరపున తీవ్రంగా ఖండించారు. ఆదివారం కేటీఆర్ ఇంట్లో పోలీసుల సోదాలు చేయడాన్ని తప్పుబట్టారు. కారణం, వారెంట్ లేకుండా పోలీసులు తనిఖీల పేరుతో దాడులకు పాల్పడటం ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శ నమని మండిపడ్డారు. కేటీఆర్ బావమరిది గృహప్రవేశం సందర్భంగా జరుగుతున్న దావత్ విషయంలో లేనిపోని ప్రచారం చేసి పోలీసులు దాడి చేయడం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. ఎక్కడో ఏదో జరిగితే కేటీఆర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. సోమవారం మాట్లాడుతూ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.. కేటీఆర్ పట్ల పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## సచివాలయం వద్ద 144 సెక్షన్ అమలు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సచివాలయపరిధిలో ఆంక్షలు విధించారు. ముట్టడి చర్యలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందన్నారు. పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం, పోలీసు శాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు షేర్, లైక్ చేయొద్దన్నారు. తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పంచాయతీ సిబ్బందికి 2వ పిఆర్సి వర్తింపజేయాలనీ ఎంపీడీవో కు వినతి

### - సిఐటీయు జిల్లా నాయకులు ఆర్ల సందీప్



**ముత్తారం.అక్టోబర్.28.(ది క్రైమ్ న్యూస్):** పంచాయతీ సిబ్బందికి 2వ పిఆర్సి వర్తింపజేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఆర్ల సందీప్ డిమాండ్ చేశారు.సోమవారం ముత్తారం ఎంపిడిఓ సురేష్ కు సిఐటియు అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి 2వ పిఆర్సి వర్తింపజేయాలని, వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,బకాయిల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 5, 6 తేదీల్లో 48 గంటల దీక్షను చేపట్టనున్నట్లు తెలిపారు.ఆయన వెంట ఎస్ఎఫ్ గర్ల్స్ కన్వీనర్ జి. స్వప్న,తదితరులున్నారు.

## తన భూమిని ఆక్రమించు కుంటున్నారని కలెక్టర్‌కు, సీపీకి ఫిర్యాదు..



**జమ్మికుంట అక్టోబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపల్ పరిధిలోని కొత్త పెల్లికి చెందిన కాటుపల్లి రాజు పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు తన తల్లిదం డ్రులు 20 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన ఆరు గంటల భూమిని స్థానిక అధి కారుల మద్దతుతో ఒక వ్యక్తి కబ్జా చేయాలని చూస్తున్నాడని, ఇట్టి విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, సీపీకి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు కాటిపెల్లి రాజు తెలిపారు. బాధితుడు రాజు తెలిపిన వివరాల ప్రకారం. జమ్మికుంట మున్సిపల్ పరిధి ధర్మారం శివారులోని సర్వే నెంబర్ 465/బి/4 లో 20 ఏళ్ల క్రితం తన తల్లిదండ్రులులైన కాటిపెల్లి లక్ష్మి, కీశే శంకరయ్య వొడ్డెపల్లి బుచ్చిరాజ లింగంకు చెందిన 0-06 గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. అప్పటి నుండి సదరు భూమి తమ ఆధీనంలోనే ఉందన్నారు. ఆరు నెలల క్రితం నుంచి అట్టి భూమితో ఎలాంటి సంబంధం లేని ఏనుగు జయపాల్ రెడ్డి అనే వ్యక్తి తనకున్న అర్థబలం, అంగబలం ఉపయోగించి నాకు సంబందించిన 0-06 గంటల భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తుండడంతో తాను ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. జయపాల్ రెడ్డి మాత్రంతన కున్న పలుకుబడిని ఉపయోగించి స్థానిక అధికారుల అండ దండలతో సర్వే నెం: 464 లో 0- 04 గుంటల భూమి తనకు ఉందంటూ అక్రమంగా సర్వే నెంబర్ 465/బి/4లోని తనకు చెందిన ఆరుగుంటల భూమిని కబ్జా చేయాలని చూస్తూ తనపై తప్పుడు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. నా భూమిని నేను ట్రాక్టర్ తో చదును చేసుకుంటుండగా స్థానిక టౌన్ సి.ఐ సహకారంతో నా మీద తప్పుడుకేసులు పెట్టడమే కాకుండా ట్రాక్టర్ డ్రైవర్పై కేసు నమోదు చేసి ట్రాక్టర్ను రెండు రోజులు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచినట్లు చెప్పారు. జమ్మికుంట తహశీల్దార్ సైతం సదరు భూమికి సంబంధించిన పత్రాలను పూర్తి స్థాయిలో పరిశీలించకుండా డానే నా వద్ద ఉన్న పత్రాలు సరియైనవి కాదంటూ, నాపై డిటి సంతకం ఫోర్జరీ చేసినాడని తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తహశీల్దార్ చేసిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగానా భూమిని కబ్జా చేయాలని చూస్తున్న వ్యక్తులకు అను కూలంగా స్థానిక సీఐ ఉన్నతాధికారులకు నివేదిక పంపించడముతో నేను నాకు జరిగిన అన్యాయముపై నా వద్ద ఉన్న ఆధార ములతో జిల్లా కలెక్టర్, జిల్లా సీపీని కలిసి వాస్తవాలను వివరించినట్లు చెప్పారు. జిల్లాఅధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించడం జరిగిందన్నారు. సదరు భూమి నాది కాదని తేలితే అధికారులు నాపై ఎలాంటి చర్యలు తీసుకున్నా సహకరి స్తానని అన్నారు. వీరితో తనకు తన కుటుంబానికి ప్రాణహాని ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.

## చిలకమ్మ కుటుంబానికి స్వర్గం రవి ఆర్థిక సాయం



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి పద్మశాలి కులస్తు రాలైనా అంచే చిలకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గం రవి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు.మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం పరిచిన స్వర్గం రవి 5 వేల రూపాయల నగదును పద్మశాలి కులస్తుల తరపున కుటుంబ సభ్యులకు అందజేశారు.నిరుపేద కుటుంబాలకు పద్మశాలి కుల సంఘం తరఫున అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రెండు రాధిక రమేష్, పద్మశాలి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్,ఉపాధ్యక్షులు దాసి శంకరయ్య, సభ్యుడు పులికంటి ప్రభాకర్, పేరాల నరసింహస్వామి,చేరాల రమేష్, పేరాల రమణయ్య, చేరాల నరసయ్య, కోట పున్నం చందర్,అంచే సాంబయ్య, కోట రాజు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా

### - పసుమర్తి చంద్రరావు ఏకగ్రీవ ఎన్నిక..
### - ఎన్నికకు తరలివెళ్లిన వైరా ఆర్యవైశ్యనాయకులు..
### - పసుమర్తి ఎన్నిక పట్ల వైరా ఆర్యవైశ్య పెద్దల హర్షం..






**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుని ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా ముగిసింది... ఖమ్మం జిల్లా కల్లూరు కు చెందిన పసుమర్తి చంద్ర రావు ను ఖమ్మం జిల్లా ఆర్యవైశ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. నామినేషన్ కార్యక్రమానికి వైరా మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా సెక్రెటరీ వనమా విశ్వేశ్వర రావు కోశాధికారి నూకల శ్రీనివాసరావు వైరా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ సెక్రెటరీ కొల్లా రాంబాబు వజనేపల్లి చక్రవర్తి నూకల ప్రసాద్ మిట్టపల్లి సత్యంబాబు గ్రంధిలక్ష్మి నరసయ్య, కొణతాలపల్లి నగేష్ వజనేపల్లి రవి శివశంకర్ తోపాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు తరలి వెళ్లారు . పసుమర్తి ఏకగ్రీవ ఎన్నిక పట్ల ఖమ్మం వైరా ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్ష వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన పసుమర్తి చంద్ర రావు ను జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు కార్యకర్తలు శాలువాలతో పూలమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో వైరా మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా సెక్రెటరీ వనమా విశ్వేశ్వర రావు కోశాధికారి నూకల శ్రీనివాసరావు వైరా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ సెక్రెటరీ కొల్లా రాంబాబు వజనేపల్లి చక్రవర్తి నూకల ప్రసాద్ మిట్టపల్లి సత్యంబాబు గ్రంధిలక్ష్మి నరసయ్య, కొణతాలపల్లి నగేష్ వజనేపల్లి రవి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు..

# జీర్ణ ఆరోగ్యానికి పచ్చిమిర్చి..

## ప్రతి రోజూ తిన్నారంటే మీ ఒళ్లు ఉక్కుమాదిరి తయారవుద్దంతే!



పచ్చి మిర్చిలో విటమిన్ ఎ, సి, బి-1, బి-1, బి-3, బి-5, బి-6, బి-9, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఎన్నో ఉంటాయి. అలాగే, పచ్చి మిరపకాయలలో ఉండే క్యాప్సైసిన్ అనే సమ్మేళనం నొప్పులను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. పచ్చి మిరపకాయలు జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా భావిస్తారు మన పూర్వీకులు. అవును.. నిజంగానే పచ్చి మిర్చి కడుపు సంబంధిత సమస్యలకు బలేగా పనిచేస్తుంది. చాలా మంది వర్షాకాలంలో ఎసిడిటీ, మలబద్ధకం వంటి అనేక సమస్యలతో బాధపడు తుంటారు. వారు పచ్చి మిరపకాయలను తీసుకోవచ్చు. పచ్చిమిర్చిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పీచు జీర్ణ సమస్యలు రాకుండా కాపాడుతుంది. పచ్చిమిర్చిలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఇందులో ఐరన్ కూడా పుష్కలంగా ఉంటుంది. అందువల్ల పచ్చి మిరపకాయలు తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. వేసవిలో చాలా మంది హీట్ స్ట్రోక్‌తో బాధపడుతుంటారు. కాబట్టి పచ్చిమిర్చి తీసుకోవడం వల్ల హీట్ స్ట్రోక్ సమస్య నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. రోజువారీ ఆహారంలో పచ్చిమిర్చి చేర్చుకోవాలనుకునే వారు రోజుకు 3 నుంచి 4 పచ్చిమిర్చి తీసుకుంటే సరిపోతుంది. అతిగా తింటే గుండెల్లో మంట వంటి సమస్యలు వస్తాయి. పైల్స్‌తో బాధపడే వారు పచ్చి మిరపకాయలు వంటి మసాలా ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.



# ఈ సమస్యలున్న వారు పొరబాటున కూడా కాలీఫ్లవర్ ముట్టుకోకూడదు.. ఎందుకంటే?



కాలీఫ్లవర్‌లో ఆరోగ్యానికి మేలు చేసే అనేక విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కానీ ప్రతిరోజూ కాలీఫ్లవర్ తినడం కొంతమందికి కొన్ని రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అందుకే ఈ సమస్యతో బాధపడేవారు కాలీఫ్లవర్ తినకుండా దూరంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీరు గ్యాస్, ఎసిడిటీ సమస్యలతో బాధపడుతుంటే క్యాలీఫ్లవర్ వినియోగాన్ని తగ్గించాలి. క్యాలీఫ్లవర్‌లో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలను పెంచుతాయి. అలాగే మీరు థైరాయిడ్ సమస్యలతో బాధపడుతుంటే కాలీఫ్లవర్ తినకండి. ఇది మీ సమస్యలను మరింత పెంచవచ్చు. కాలీఫ్లవర్ తినడం వల్ల థైరాయిడ్ గ్రంథి అయోడిన్‌ను ఉపయోగించుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల సమస్యలు తలెత్తుతాయి. కాలీఫ్లవర్ ముఖ్యంగా 3, %4 హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి, థైరాయిడ్ రోగులు కాలీఫ్లవర్ వినియోగాన్ని తగ్గించాలి. మీకు గాల్ బ్లాడర్, కిడ్నీలో రాళ్లు ఉన్నట్లయితే కాలీఫ్లవర్ తినకపోవడమే మంచిది. కాలీఫ్లవర్‌లో క్యాల్షియం ఉంటుంది. ఇది రాళ్ల సమస్యను పెంచుతుంది. అలాగే మీకు రక్తం గడ్డకట్టే సమస్యలు ఉంటే కాలీఫ్లవర్ తినవద్దు. కాలీఫ్లవర్‌లో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది శరీరంలోని రక్తాన్ని చిక్కగా చేస్తుంది. కాబట్టి ఇలాంటి వారు కాలీఫ్లవర్ అస్సలు తినకూడదు. గర్భధారణ సమయంలో కాలీఫ్లవర్ తినకూడదు. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా గర్భధారణ సమయంలో గ్యాస్, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి క్యాలీఫ్లవర్‌ను నివారించడం చాలా ముఖ్యం.




## ఉదయాన్నే ఖాళీకడుపుతో ఇవి రెండంటే రెండే ఆకులు తినడం అలవాటు చేసుకోండి..! క్రమంగా మ్యాజిక్ చూస్తారు..



తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. సీజనల్ వ్యాధులను దూరం చేయడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. తులసి ఆకులను తినటం వల్ల మనసును ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. తులసి ఆకులు పళ్లు, చిగుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. తులసి ఆకుల రసం లేదా కషాయాన్ని నోటితో పుక్కిలించి ఉమ్మేయటం వల్ల నోటి నుంచి వచ్చే వాసన తగ్గిపోతుంది. వర్షాకాలంలో తులసి ఆకులను తినడం వల్ల శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది శ్వాసకోశ వ్యవస్థను శుభ్రపరుస్తుంది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల దానిలోని పోషకాల వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఆకలిని నియంత్రించడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పరగడుపునే తులసి ఆకులను తినటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. అంతేకాదు, తులసిలోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. రక్తపోటును తగ్గించి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తులసిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

## ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? డయాబెటిస్ రోగానికి చేరువైనట్లే..



ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మధుమేహం (డయాబెటిస్) కేసులు వేగంగా పెరుగుతున్నాయి. మధుమేహం ముందు పరిస్థితిని అంటే.. రోగం ప్రారంభానికి ముందు ప్రీడయాబెటిస్ అని పిలుస్తారు. మధుమేహం ప్రారంభ దశలో రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి.. క్రమంగా పెరుగుతుంటాయి.. అయితే.. ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది మధుమేహం ప్రారంభ సంకేతం.. ఈ దశలో సరైన చర్యలు తీసుకుంటే, ఈ వ్యాధిని నివారించడం సాధ్యమవుతుంది. వైద్య నిపుణుల ప్రకారం.. ప్రీడయాబెటీస్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ లేకుండా పోయే అవకాశం ఉంది.. ఇది తరువాత టైప్ 2 మధుమేహం రూపాన్ని తీసుకోవచ్చు.. సరైన సమయంలో గుర్తించడం ద్వారా డయాబెటిస్ ను నియంత్రించవచ్చు. సరైన వైద్యాన్ని తీసుకోవచ్చు.. ప్రీడయాబెటిస్ లక్షణాలు: ప్రీడయాబెటిస్ లక్షణాలు తరచుగా చాలా తక్కువగా ఉంటాయి.. ప్రజలు సాధారణంగా వాటిని విస్మరిస్తారు. కానీ అలసట, తరచుగా దాహం, ఆకలి పెరగడం, బరువులో అవాంఛనీయ మార్పులు వంటి చిన్న చిన్న సమస్యలపై శ్రద్ధ పెట్టాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువసార్లు మూత్రవిసర్జన చేయడం, తరచుగా పుండ్లు కావడం, చూపు స్పష్టంగా లేకపోవడం, గాయాలు, దెబ్బలు త్వరగా మానకపోవడం కూడా ప్రీడయాబెటిస్ సంకేతాలే.. ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే రక్తంలో చక్కెరను తనిఖీ చేయాలి. సమయానుకూలంగా పరీక్షలు చేయించుకోవడం - జీవనశైలిలో మార్పులు తప్పనిసరి.. ఇంకా, మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వారి కుటుంబంలో మధుమేహం ఉన్నా.. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పరీక్షించడం అవసరం. రెగ్యులర్ పరీక్షల ద్వారా, ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం మాత్రమే కాకుండా దానిని సకాలంలో నియంత్రించవచ్చు. ప్రిడయాబెటిస్ రిస్క్ నుంచి ఇలా బయటపడండి: ఆరోగ్యకరమైన ఆహారం, పండ్లు, కూరగాయలు, గింజలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె అధికంగా ఉండే ఆహారం ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మరింత చురుకుగా ఉండటం, బరువు తగ్గడం, ధూమపానం మానేయడం, అవసరమైన మేరకు మందులు తీసుకోవడం ద్వారా ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు..

## మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు



మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

## సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!



సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

## పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..



మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.



# అలాంటి వార్తలపై నయన్ మండిపాటు

## అలాంటి ప్రయత్నం చేయలేదు : నయనతార

హీరోయిన్లు తాము చేసే సినిమాల గురించే కాకుండా ఇతర విషయాలపైనా వార్తల్లో నిలుస్తుంటారు. అందులో వారి ప్రమేయం ఉండొచ్చు ఉండకపోవచ్చు. ఒక్కోసారి ఏ సంబంధం లేకుండానే వార్తలకెక్కుతారు. తాజాగా అలాంటి వార్తలపై నయనతార మండిపడ్డారు. తాను ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు గతంలో వచ్చిన వార్తలను ఆమె ఖండించారు. దేవుడు ఇచ్చిన తన ముఖాన్ని మార్చుకోవాలని ఎప్పుడూ ప్రయత్నించలేదని, ఆ ఆలోచన కూడా రాలేదని తెగేసి చెప్పారు. నయన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన కొన్నాళ్ల తర్వాత పలు చిత్రాల్లో ఆమె ముఖం తొలి సినిమాలో కంటే సన్నగా కనిపించింది. దీంతో ఆమె ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారనే రూమర్స్ మొదలయ్యాయి. తాజాగా నయనతార వాటికి ఫుల్‌స్టాప్ పెట్టారు. ఆదివారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె దీనిపై మాట్లాడారు. "నా కనుబొమ్మలు అంటే నాకు చాలా ఇష్టం. వాటి ఆకారం ఎప్పుడూ మారుస్తూ ఉంటాను. ప్రతి రెడ్ కార్పెట్ ఈవెంట్లకు ముందు వాటిని మార్చుతుంటాను. వాటి కోసం ఎంతో సమయాన్ని కేటాయిస్తాను. కనుబొమ్మల ఆకారం మారినప్పుడల్లా ముఖంలో మార్పు కనిపిస్తుంది. బహుశా అందుకే నా ముఖంలో మార్పులు వచ్చాయని ప్రజలు అనుకొని ఉంటారు. వాళ్లు అనుకున్నది నిజం కాదు.. అలాగే డైటింగ్ వల్ల కూడా నా ముఖంలో మార్పులు రావచ్చు. ఒక్కోసారి బుగ్గలు వచ్చినట్లు కనిపిస్తుంటాయి. ఇంకోసారి అవి లోపలికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. కావాలంటే మీరు నన్ను గిచ్చి చూడొచ్చు.. నా శరీరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉండదు" అని నయనతార అన్నారు. ప్రస్తుతం ఆమె కోలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లోనూ బిజీ అయ్యారు. గతేడాది 3 సినిమాలతో అలరించిన నయన్ ప్రస్తుతం ఐదు సినిమాలతో బిజీగా ఉన్నారు.




# సాయి పల్లవి అంటే.. సాయి పల్లవే ఆమె నటనకు ఫిదా...

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, శివకార్తికేయన్ జంటగా విశ్వనటుడు కమల్ హాసన్ నిర్మిస్తున్న సినిమా అమరన్. ఈ సినిమా దీపావళి కానుకగా పలు భాషల్లో అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది. కానీ.. సాయి పల్లవి ప్రమోషన్స్ అటెండ్ కాకుండా చేసిన పని చూస్తే మీరు గ్రేట్ అనాల్సిందే.. ఇంతకీ సాయి పల్లవి ప్రమోషన్స్‌కి ఎందుకు అటెండ్ కావడం లేదు.. ఇంతకీ సాయి పల్లవి ఎం చేశారంటే.. అమరన్.. ఈ సినిమాని కాశ్మీర్ నేపథ్యంలో శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత సంఘటనలతో రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ : ట్రూ స్టోరీస్ ఆఫ్ మోడరన్ మిలిటరీ' పుస్తకం ఆధారంగా యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సాయి పల్లవి తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర సందేశాన్ని పోస్ట్ చేశారు. "అమరన్ కోసం ప్రమోషన్‌లను ప్రారంభించే ముందు నేను నేషనల్ వార్ మెమోరియల్‌ని సందర్శించాలనుకున్నాను. ఈ పవిత్రమైన ఆలయంలో, మన కోసం తమ ప్రాణాలను అర్పించిన ప్రతి బ్రేవ్‌హార్ట్ జ్ఞాపకార్థం వేలకొద్దీ 'ఇటుక లాంటి పలకలు' ఉన్నాయి. మేజర్ ముకుంద్ వరదరాజన్, సిపాయి విక్రమ్ సింగ్ లకు నివాళ్లు తెలుపుతున్నపుడు నా ఒళ్ళు పులకరించి పోయింది" అంటూ పోస్ట్ చేశారు. దీంతో అందరు సాయి పల్లవి గెస్చర్ కి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సాయి పల్లవికి నేను పెద్ద అభిమానిని దిగ్గజ దర్శకుడు మణిరత్నం

తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం నటి సాయి పల్లవిని ప్రశంసలతో ముంచెత్తాడు. సాయి పల్లవికి నేను నేను పెద్ద అభిమానిని. తను అంటే చాలా ఇష్టమని. సమయం దొరికినప్పుడు కచ్చితంగా ఆమెతో సినిమా చేస్తానని మణిరత్నం వెల్లడించాడు. కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా ఈ సినిమా రానుండగా.. ఇందులో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా జరుపగా ఈ వేడుకకు ముఖ్య అతిథిగా దర్శకుడు మణిరత్నం వచ్చి మాట్లాడాడు. ఈ క్రమంలోనే సాయి పల్లవి గురించి మాట్లాడుతూ.. సాయి పల్లవికి నేను నేను పెద్ద అభిమానిని. తను అంటే చాలా ఇష్టమని. సమయం దొరికినప్పుడు కచ్చితంగా ఆమెతో సినిమా చేస్తానని మణిరత్నం వెల్లడించాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.





# రెండు పార్టులుగా ఎస్ఎస్ఎంబీ29

## బడ్జెట్ తెలిస్తే షాక్

తెలుగు సినిమా స్థాయిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిన స్టార్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు ఎస్ఎస్ రాజమౌళి. ఈ పాన్ ఇండియా దర్శకుడి కాంపౌండ్ నుంచి వచ్చిన బాహుబలి ఫ్రాంఛైజీ, ఆర్ఆర్ఆర్ ఏ రేంజ్‌లో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాయో తెలిసిందే. ఈ రెండు సినిమాలను ఓవర్‌టేక్ చేస్తూ.. తన రికార్డును తానే అధిగమించే భారీ స్కెచ్ వేసుకొని మహేశ్ బాబు హీరోగా ఎస్ఎస్ఎంబీ 29తో ముందుకొస్తున్నాడు జక్కన్న. వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర అప్‌డేట్ ఇప్పుడు మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. గ్లోబల్ అడ్వెంచరస్ సినిమాగా రాబోతున్న ఈ చిత్రం రూ.1000 కోట్ల బడ్జెట్‌తో రాబోతుంది. రెండు పార్టులుగా తెరకెక్కనుంది. భారత అత్యంత ఖరీదైన సినిమాగా నిలువబోతుంది. జక్కన్న మహేశ్ బాబుతో ఎలాంటి సినిమాను ప్లాన్ చేస్తున్నాడో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తుండగా.. ఈ ఫొటోలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.



# ఖలేజా గురించి మాట్లాడితే గొడవపడేవాడిని :

## విజయ్ దేవరకొండ

మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం లక్కీ భాస్కర్. గత ఏడాది 'సార్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకీ అట్లూరి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథులుగా రౌడి హీరో విజయ్ దేవరకొండతో పాటు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ వేడుకలో విజయ్ మాట్లాడుతూ.. తనకు సితార ఎంటర్‌టైనమెంట్స్‌తో మంచి అనుభందం ఉందని విజయ్ తెలిపాడు. పెళ్లి చూపులు మూవీ విజయం సాధించిన తర్వాత నా ఫస్ట్ చెక్ సితార ఎంటర్‌టైనమెంట్స్ నుంచి అందుకున్నాను. త్రివిక్రమ్ గారు నన్ను ఆఫీస్‌లో కుర్చోబెట్టి నా ఫస్ట్ చెక్ ఇప్పించారు. ఇది జరిగి 7 ఏండ్లు అవుతుంది. సితార అప్పుడు చెక్ ఇస్తే.. ఇన్ని సంవత్సరాలు పట్టింది సినిమా చేయడానికి. ఇప్పుడు మేం కలిసి వీడీ12 చేస్తున్నాం. త్రివిక్రమ్ సర్‌ని ఫస్ట్ టైం కలవడం నా లైఫ్‌లో మర్చిపోలేని క్షణం. నా పర్సనల్ ఫేవరెట్ చిత్రాలు అతడు, ఖలేజా. ఖలేజా సినిమా అయితే ఎవడైనా నచ్చలేదు అంటే నేను వాడితో గొడవ పడే వాడిని అంటూ విజయ్ చెప్పుకొచ్చాడు. అలాంటి మనిషి నాకు చెక్ ఇచ్చి నువ్వు స్టార్ అవుతావు అంటూ చెప్పాడు. ఎవరు సినిమాలు చూస్తూ పెరిగామో ఆ వ్యక్తి మనల్ని స్టార్ట్ అవుతారు అని చెప్పినప్పుడు చాలా ఆనందం వేసింది అంటూ విజయ్ చెప్పుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# భారీ క్యూ ఉంది.. ఏదీ ఫైనల్ చేస్తారో

## చిరంజీవి ఒకే కోసం దర్శకుల ఎదురుచూపులు

చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'విశ్వంభర' చిత్రీకరణ తుదిదశలో ఉంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రావలసింది కానీ పలు కారణాలతో వెనక్కి వెళ్లింది. ఈ చిత్రం తర్వాత చిరంజీవి తదుపరి చిత్రం ఏంటనేది ఇప్పుడు చర్చ. ఈ విషయంపై చిరంజీవి కూడా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. 'విశ్వంభర' సంక్రాంతి తర్వాత విడుదల కాబట్టి చిరంజీవి కూడా నెక్స్ట్ ఏంటి అనే విషయంలో కూల్‌గా ఉన్నారు. అయితే ఆయనతో సినిమా కోసం పలు దర్శకులు, రచయితలు వాళ్ల పనులతో బిజీగా ఉన్నారు. చిరు సిగ్నల్ ఇస్తే సెట్స్ మీదకు వెళ్లడానికి కంగారుగా ఉన్నారు. రచయిత, దర్శకుడు బీవీఎస్ రవి చిరంజీవికి ఓ కథ చెప్పారు. అయితే దర్శకుడు మాత్రం ఆయన కాదు. మోహన్ రాజాతో కలిసి ఆయన వర్క్ చేస్తున్నారు. కథ దాదాపుగా సిద్ధమైంది. చిరు 'ఓకే' అంటే ప్రాజెక్ట్ సెట్ అయిపోయినట్లే. చిరంజీవి కోసం బీవీఎస్ రవి ఓ సామాజిక సందేశం నిండిన కథ రాశారట. 'ఠాగూర్' తరహా సినిమా అని, బలమైన సందేశంతో పాటు, కమర్షియల్ హంగులన్నీ ఉంటాయని తెలుస్తోంది. ఇదే విషయంపై బీవీఎస్ రవి కూడా ఓ స్టేట్‌మెంట్ ఇచ్చారు. "చిరంజీవి అంటే, పాటలు డాన్సులు గుర్తొస్తాయి. ఆ తరహా చిత్రాలు ఆయనే ఎన్నో చేశారు. అలాగే సందేశాత్మక చిత్రాలు చేశారు. వాటిని ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. ఓ పెద్ద స్టార్ బలమైన సందేశాన్ని ఇస్తే , చాలామందికి చేరువ అవుతుందని, తాను అలాంటి కథే సిద్ధం చేశానని చెప్పుకొచ్చారు బీవీఎస్ రవి. 'విశ్వంభర' తమ సినిమానే మొదలవుతుందని కూడా చెప్పారు.

# దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై స్పందించిన పవన్

కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై నటుడు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రియాక్టయ్యారు. ఆయనతో పాటు విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ కూడా తనదైన స్టైల్‌లో రెస్పాండ్ అయ్యారు. బీజేపీ, డీఎంకే సిద్ధాంతాలకు వ్యతిరేఖంగా ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేతకు పవన్, ప్రకాష్ ఎం చెప్పారంటే.. "నాకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు. కానీ, నేను పాలిటిక్స్ విషయంలో భయపడడం లేదు" అంటూ విజయ్ ఆదివారం తన పార్టీ తొలి మహానాడులో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే దేశ నలుమూలల నుండి సినీ, రాజకీయ ప్రముఖులు విజయ్‌కి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా అభినందనలు తెలిపారు. పవన్ తన పోస్ట్‌లో " సిద్ధులు, సాధువులకు నిలయమైన తమిళనాడులో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన విజయ్ కి నా హృదయపూర్వక అభినందనలు" అంటూ పోస్ట్ చేశారు.





Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com